



# ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక







సంపుటి: 4 సంచిక: 104, పేజీలు - 08

మంగళవారం, జులై 13, 2024 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati


## గట్టి టీంను రెడీ చేసుకున్న రేవంత్

**- బీఆర్ఎస్‌కు ఆ విధంగా చెక్ పెడుతున్నారా.?**


**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** రాజకీయాల్లో అనుభవం ముఖ్యం కాదు. అప్పటికప్పుడు అనువైన నిర్ణయాలు తీసుకోవడమే రాజకీయాల్లో రాణిస్తారు. గతంలో మంత్రి పదవి కూడా దక్కని రేవంత్ రెడ్డి ఏకంగా ముఖ్యమంత్రి పదవి దక్కించుకున్నారు. ఇది ఆయన వద్దకు చేరిన పదవి కాదు. శ్రమించి చెమటోడ్చి తన వద్దకే పదవిని రప్పించుకున్నారు. ఉద్దండులను, సీనియర్ నేతలను తోసిరాజని ఆయన పదవి తెచ్చుకోవడం ఆషామాషీ కాదు. ఎందుకంటే అది కాంగ్రెస్ పార్టీ. ఒకరు ముందుకు నెడితే నలుగురు వెనక్కు లాగుతారు. అలాంటి కాంగ్రెస్ ను తన నాయకత్వంలో అధికారంలోకి తేవడం నిజంగా రేవంత్ రెడ్డి లక్కు అనే చెప్పాలి. పదేళ్లు ఎవరికీ సాధ్యం కానిది తాను చేసి చూపించారన్న పేరును హైకమాండ్ వద్ద తెచ్చుకోగలిగారు.

### ప్రభుత్వాన్ని కూలదోస్తామని

రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత కూడా అనేక అనుమానాలు బయలుదేరాయి. బీఆర్ఎస్ నేతలే ఈ ప్రభుత్వాన్ని కూల్చి వేస్తామని బహిరంగ హెచ్చరికలు జారీ చేశారు. కేసీఆర్ తిరిగి ముఖ్యమంత్రి అవుతారని నేతలు చేసిన వ్యాఖ్యలు కలకలం రేపాయి. అయితే పార్లమెంటు ఎన్నికల్లో రేవంత్ రెడ్డి బీఆర్ఎస్ ను సోదిలో లేకుండా చేయగలిగారు. ఒక్క సీటు రాకుండా చేయడంలో రేవంత్ రెడ్డి సక్సెస్ అయ్యారు. ఎందుకంటే రైతు రుణమాఫీతో పాటు కాంగ్రెస్ ఇచ్చిన గ్యారంటీల అమలుకు తేదీలు చెప్పి మరీ ప్రజలను మరలా కాంగ్రెస్ వైపు సమర్థవంతంగా తిప్పగలిగారు. వచ్చింది ఎనిమిది స్థానాలయినా తక్కువమీ కాదు. ఎందుకంటే బీజేపీని తట్టుకుని మరీ కాంగ్రెస్ పార్టీ ఎనిమిది పార్లమెంటు స్థానాలను దక్కించుకోగలిగింది.

### ముఖ్యమైన నేతలను

ఇక కాంగ్రెస్ లోనూ రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఎన్నాళ్లు ఉంటారన్న అనుమానం అందరిలోనూ కలిగింది. ఈ నేపథ్యంలో తన చుట్టూ ఉన్న టీంను ఆయన గట్టిగా చేసుకున్నారు. ముఖ్యంగా దళిత సామాజికవర్గానికి చెందిన మల్లు భట్టి విక్రమార్క లేకుండా రేవంత్ రెడ్డి అడుగు కూడా బయటపెట్టరు. ప్రతి కార్యక్రమంలో ఆయన తన వెంట ఉండేలా చూసుకుంటున్నారు. ఢిల్లీ వెళ్లినా మరో చోటకు వెళ్లినా భట్టికి ఇచ్చే గౌరవం మరొక నేతకు ఆయన ఇవ్వడం లేదు. అలాగే ఎన్నికలకు ముందు వరకూ తనపై ఒంటి



కాలుపై లేచే కోమటిరెడ్డి వెంకటరెడ్డి, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వంటి నేతలను కూడా ఆయన దారికి తెచ్చుకోగలిగారు. ఎంతగా అంటే మరోసారి సీఎం రేవంత్ అనే అన్నంత తరహాలో వారు చేస్తున్న వ్యాఖ్యలు రేవంత్ వారిని ఏ రకంగా సెట్ చేయగలిగారో

6లో

## మీకున్న అర్హతేంటి.?

**- కోర్టుకెక్కిన స్మిత విధానం**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ ఐఏఎస్, రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ మెంబర్ స్మితా సబర్వాల్ ఈమధ్య తరచూ వార్తల్లో నిలుస్తున్నారు. అఖిల భారత్ సర్వీసుల్లో దివ్యాంగులకు రిజర్వేషన్లు అవసరమా..? అంటూ ట్విట్టర్‌లో ఆమె చేసిన పోస్టు నెట్టింట పెద్ద దుమారాన్ని రేపగా అది ఇంకా చల్లారలేదు. దివ్యాంగుల రిజర్వేషన్లపై స్మితా సబర్వాల్ చేసిన పోస్టులపై నెటిజన్లే కాకుండా దేశంలోని చాలా మంది మాజీ ఐఏఎస్‌లు, ప్రజా ప్రతినిధులు స్పందించటమే కాదు ముక్తకంఠంతో వ్యతిరేకించారు కూడా. అయితే ఆమె మాత్రం తన అభిప్రాయాన్ని ఇప్పటికి కూడా మార్చుకోకుండా తాను చేసిన స్టేట్‌మెంట్‌కే కట్టుబడి

6లో

## జైలు నుంచి లెఫ్టినెంట్ గవర్నర్‌కు కేజ్రీవాల్ లేఖ

**- జైలు అధికారుల అభ్యంతరం**



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** అరవింద్ కేజ్రీవాల్ మరో వివాదంలో చిక్కుకున్నారు. ఇప్పటికే ఢిల్లీ మద్యం కేసులో అరెస్ట్ అయిన ఆమ్ ఆద్మీ చీఫ్ కన్వీనర్ గత కొన్ని నెలలుగా తీహార్ జైలులో ఉంటున్నారు. మొదట ఈడీ అరెస్ట్ చేయగా ఆ తర్వాత సీబీఐ కూడా అదుపులోకి తీసుకుంది. ఇక ఈడీ కేసులో బెయిల్ లభించినా సీబీఐ కేసులో ఊరట లభించకపోవడంతో జైలులోనే ఉన్నారు. ఈ క్రమంలోనే జైలు నిబంధనల ఉల్లంఘనలకు అరవింద్ కేజ్రీవాల్ పాల్పడ్డారని జైలు అధికారులు పేర్కొంటున్నారు. అయితే జైలులో ఉన్న కేజ్రీవాల్ ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వినయ్ కుమార్ సక్సేనాకు తాజాగా ఒక లేఖ రాశారు. అయితే ఆయన అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారని తీహార్ జైలు అధికారులు పేర్కొనడం ప్రస్తుతం పెను సంచలనంగా మారింది. అయితే ప్రస్తుతం జైల్లో ఉన్న సీఎం అరవింద్ కేజ్రీవాల్ గవర్నర్‌కు రాసిన లేఖలో స్వాతంత్ర వేడుకల గురించి ప్రస్తావించడమే ఇప్పుడు కొత్త సమస్యకు కారణం అయింది. జైలు

6లో

## కవితకు బెయిల్ నిరాకరణ

**- తప్పిన కేటీఆర్ అంచనాలు**



**న్యూఢిల్లీ / హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితకు బెయిల్ వస్తుందన్న తెలంగాణ మాజీ మంత్రి కేటీఆర్ అంచనాలు తలకిందులు అయ్యాయి. సుప్రీంకోర్టు ఎమ్మెల్సీ కవితకు బెయిల్ మంజూరు చేయలేదు. ఈ కేసులో సీబీఐ, ఈడీ వాదనలు విన్న తర్వాతనే తదుపరి నిర్ణయం ప్రకటిస్తామని దర్యాప్తు సంస్థలకు సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. మార్చి నెలలో హైదరాబాద్ కు వచ్చి విచారణ చేపట్టిన అనంతరం ఈడీ అధికారులు కవితను అరెస్ట్ చేసి, ఢిల్లీకి తరలించారు. అప్పటి నుంచి ఢిల్లీలోని తిహార్ జైల్లో ఉంటున్న ఎమ్మెల్సీ కవితకు మధ్యంతర బెయిల్ ఇచ్చేందుకు జస్టిస్ గవాయి, జస్టిస్ విశ్వనాథన్ లతో కూడిన సుప్రీం ధర్మాసనం సోమవారం నాడు నిరాకరించింది.

### కవిత తరపున ముకుల్ రోహత్గీ వాదనలు

సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గీ ఎమ్మెల్సీ కవిత తరపున వాదనలు వినిపించారు. మార్చి నుంచి గత 5 నెలలుగా కవిత జైల్లో ఉన్నారు. మహిళ అయి, అందులోనూ ప్రజా ప్రతినిధి అయిన కవితను ఇంకెంత కాలం జైల్లో ఉంచుతారని దర్యాప్తు సంస్థల తీరును ముకులు రోహత్గీ ప్రశ్నించారు. ఈ కేసులో ఇప్పటికే

6లో

## ఏపీలో మహిళలకు తీపికబురు

- ఆరోగ్యశాఖపై సీఎం చంద్రబాబు సమీక్ష
- ఎన్టీఆర్ బేబీ కిట్ల పంపిణీపై కీలక నిర్ణయం
- బాలింతలకు పంపిణీ చేయాలని అధికారులకు ఆదేశం





**అమరావతి (ప్రశ్న న్యూస్)** అధికారంలోకి వచ్చిన తర్వాత పాలనలో తన మార్కు చూపిస్తున్న ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు పలు కీలక నిర్ణయాలు తీసుకుంటున్నారు. అలాగే 2014 ప్రభుత్వ హయాంలో తీసుకువచ్చిన అనేక కార్యక్రమాలను తిరిగి ప్రారంభిస్తున్నారు. ఈ క్రమంలోనే సీఎం చంద్రబాబు నాయుడు మరో పథకాన్ని తిరిగి ప్రవేశపెట్టాలని నిర్ణయం తీసుకున్నారు. సోమవారం ఆరోగ్యశాఖ మీద సీఎం సమీక్ష నిర్వహించారు. సచివాలయంలో నిర్వహించిన సమీక్షలో మంత్రి సత్యకుమార్ యాదవ్, వైద్యారోగ్యశాఖ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైద్యారోగ్యశాఖలో 2014-19 మధ్య అమలు చేసిన ఉత్తమ విధానాలను మళ్లీ ప్రవేశపెట్టాలని చంద్రబాబు అధికారులను ఆదేశించారు.

6లో

## చంద్రబాబుతో ప్రపంచ బ్యాంకు బృందం భేటీ

**- మూడు రోజులుగా అమరావతిలోనే**



**అమరావతి (ప్రశ్న న్యూస్)** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో ప్రపంచ బ్యాంకు ప్రతినిధులు భేటీ అయ్యారు. సచివాలయంలో పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ, సీఆర్డీఏ కమిషనర్ కాటమనేని భాస్కర్ తో కలిసి వరల్డ్ బ్యాంక్ ప్రతినిధులతో కలిసి సీఎం చంద్రబాబు నాయుడుతో సోమవారం ప్రపంచ బ్యాంక్ ప్రతినిధులు భేటీ అయ్యారు. నలుగురు సభ్యులతో కూడిన ప్రపంచ

6లో

## దేశంలో టాప్-5 రాష్ట్రాలతోనే ఏపీకి పోటీ

**- ఫిక్స్ చేసిన చంద్రబాబు**



**అమరావతి (ప్రశ్న న్యూస్)** దేశంలో టాప్-5 రాష్ట్రాలతో పోటీ పడే విధంగా ఏపీ నూతన పారిశ్రామికాభివృద్ధి విధానం ఉండాలని, ఆ దిశగా తగిన చర్యలు తీసుకోవాలనిఏపీ సీఎం చంద్రబాబు అధికారులకు సూచించారు. నూతన పారిశ్రామిక విధానం రూపకల్పనలో నీతి ఆయోగ్ ఆలోచనలను కూడా పరిగణనలోకి తీసుకోవాలని చంద్రబాబు అధికారులను ఆదేశించారు. త్వరలో అమల్లోకి తేనున్న నూతన

6లో

## తెలంగాణలో హ్యుందాయ్ కొత్త మెగా టెస్టింగ్ సెంటర్

- ఇంజనీరింగ్ సెంటర్ విస్తరణకూ పెట్టుబడులు
- పెరగనున్న ఉద్యోగ అవకాశాలు
- హ్యుందాయ్ ప్రతినిధులతో సీఎం రేవంత్ రెడ్డి చర్చలు



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణకు పెట్టుబడులు వెల్లువ కొనసాగుతోంది. పెట్టుబడులే లక్ష్యంగా విదేశీ పర్యటన చేపట్టిన సీఎం రేవంత్ రెడ్డి బృందం ప్రస్తుతం దక్షిణ కొరియాలో పర్యటిస్తున్న విషయం తెలిసిందే. అమెరికాలో పర్యటించిన రేవంత్ రెడ్డి బృందం 19 కంపెనీలతో ఒప్పందాలు కుదుర్చుకుని 31 వేల కోట్లకు పైగా పెట్టుబడులు రాబట్టగా దక్షిణ కొరియాలోనూ అదే వేటలో ఉన్నారు. ఈ క్రమంలోనే ప్రపంచ ప్రఖ్యాత హ్యుందాయ్ మోటార్స్ సంస్థ ప్రతినిధులతో భేటీ అయిన రేవంత్ రెడ్డి.. తెలంగాణలో పెట్టుబడులు పెట్టాలని ఆహ్వానించారు. ఈ క్రమంలోనే తన సరికొత్త మెగా టెస్టింగ్ సెంటర్‌ను తెలంగాణలో ఏర్పాటు చేసేందుకు హ్యుందాయ్ మోటార్స్ ముందుకొచ్చింది. హ్యుందాయ్ మోటార్స్ అనుబంధ హ్యుందాయ్ మోటార్ ఇండియా ఇంజినీరింగ్ ప్రైవేట్ లిమిటెడ్ ద్వారా తెలంగాణలో మెగా టెస్టింగ్ సెంటర్ ఏర్పాటు కానుంది. భారీ ఎత్తున ఏర్పాటు కానున్న

6లో

## సీతారామ ప్రాజెక్టు ఘనత మాదంటే మాది

**- కాంగ్రెస్, బీఆర్ఎస్ క్రెడిట్ వార్ షురూ**




**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో నిర్మించిన సీతారామ ప్రాజెక్టు ప్రారంభానికి సిద్ధమయింది. ఇప్పటికే ట్రయల్ రన్ విజయవంంగా నిర్వహించారు. ఈ పంప్ హౌస్ నిర్మాణం పూర్తి కావడంతో ఆగస్టు 15న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దీనిని ప్రారంభించనున్నారు. తర్వాత రేవంత్ రెడ్డి బహిరంగసభలో ప్రసంగించనున్నారు.

### 2026 నాటికి ప్రతీ ఎకరాకు సాగునీరిస్తామన్న మంత్రి ఉత్తమ్

2026 ఆగస్టు నాటికి సీతారామ ప్రాజెక్టు కింద ప్రతి ఎకరాకు సాగునీరు అందించడానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని కాంగ్రెస్ చెబుతోంది. బిఆర్ఎస్ ప్రభుత్వం అసంపూర్తిగా వదిలేసిన సీతారామ ప్రాజెక్టు ఇప్పుడు కాంగ్రెస్ హయాంలో పూర్తయ్యే దశకు చేరుకుందని మంత్రులు ప్రకటించారు. గోదావరి రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు ద్వారా పూర్తి ఆమోదం పొందామని సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుకు గోదావరి నది నుండి 67 టిఎంసిల నీరు అందుతుందని స్పష్టం చేస్తున్నరు. బీఆర్ఎస్ పాలనలో అసమర్థత, వృథా ఖర్చులు ఉన్నాయని, రీడిజైనింగ్ ముసుగులో ప్రాజెక్టు వ్యయాన్ని రూ. 2,400

6లో

## వరంగల్ టెక్స్‌టైల్ పార్కులో కొరియా పెట్టుబడులు

- సీఎం రేవంత్ రెడ్డి పిలుపునకు టెక్స్‌టైల్ ఫెడరేషన్ సానుకూలత
- పెట్టుబడులకు ముందుకొచ్చిన 25 దిగ్గజ కంపెనీలు



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణకు పెట్టుబడులే లక్ష్యంగా సీఎం రేవంత్‌రెడ్డి విదేశీ పర్యటన కొనసాగుతోంది. అమెరికా పర్యటన పూర్తి చేసుకున్న సీఎం రేవంత్ రెడ్డి బృందం అటు నుంచి నేరుగా దక్షిణ కొరియాకు చేరుకుని పెట్టుబడుల వేట

6లో

# కబ్జా కోరల్లో నిజాంపేట్ మున్సిపల్ ఆఫీస్‌కు కేటాయించిన స్థలం

- రూ. 100 కోట్ల ప్రభుత్వ స్థలాన్ని లాక్కునేందుకు అక్రమార్కుల కుట్రలు
- సర్వే నెం. 233/1లో ఎన్ఎంసీ ఆఫీస్‌కు స్థలం కేటాయించిన గత కలెక్టర్
- కాపాడాలని ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన బీజేపీ నేత ఆకుల సతీష్








ప్రజాప్రశ్న

నిజాంపేట్‌లో రూ. 100 కోట్ల కార్పొరేషన్ స్థలం కొట్టేయడానికి స్కెచ్..!

కుత్బుల్లాపూర్(ప్రశ్న న్యూస్) కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం కోసం సర్వేనెంబర్ 233/1లో కేటాయించిన ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించేందుకు కొందరు అక్రమార్కులు కుట్రలు చేస్తున్నారని, ఎట్టి పరిస్థితుల్లో ఈ ప్రభుత్వ స్థలాన్ని కాపాడాలని కోరుతూ సోమవారం నిజాంపేట్ కార్పొరేషన్ బీజేపీ మాజీ అధ్యక్షులు, సీనియర్ నాయకులు ఆకుల సతీష్ పలువురు కార్యకర్తలతో కలిసి కలెక్టరేట్‌లోని ప్రజావాణిలో అడిషనల్ కలెక్టర్‌కు ఒక ఫిర్యాదు లేఖను అందజేశారు. అనంతరం ఒక ప్రకటనలో ఆయన మాట్లాడుతూ నిజాంపేట్ సర్వే నెంబర్ 233/1 నందు 4.19 ఎకరాల స్థలాన్ని కేటాయిస్తూ 2020లో అప్పటి కలెక్టర్ వాసం వెంకటేశ్వర్లు ఉత్తర్వులు జారీ చేశారని, తర్వాత ఈ కార్పొరేషన్ స్థలాన్ని ఐరన్ షీట్‌లు, చిన్న నిర్మాణంతో గతంలో నిజాంపేట్ మున్సిపల్ కమిషనర్‌గా పనిచేసిన గోపి(ఐఏఎస్) కాపాడటం జరిగిందన్నారు. అనంతరం ఈ స్థలాన్ని దక్కించుకోవడానికి 6 కేసులు వేయడమే కాకుండా ఇటీవల కాలంలో మళ్లీ హైకోర్టును (డబ్ల్యూపీ :18995/2024) ఆశ్రయించి "నాట్ టు ఎంటర్‌ఫేర్ ఆర్డర్" తెచ్చుకుని, గత నెల 22న ప్రైవేట్ వ్యక్తులకి అనుకూలంగా తీర్పు వచ్చేవిధంగా కమిషనర్, మేయర్ భర్త లీగల్ ఒపీనియన్ తయారు చేయించే పనిలో ఉండడం బాధాకరమనిన్నారు. నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కోసం కేటాయించిన స్థలాన్ని కాపాడేందుకు బీజేపీ పార్టీ నిరంతరం పోరాడుతుందని అయినప్పటికీ అక్రమార్కులు అధికారుల తలలు వంచి వక్రమార్గాల్లో కోట్ల విలువ చేసే ప్రభుత్వ స్థలాన్ని చేజిక్కించుకునే ప్రయత్నాలు చేస్తుండటం బాధాకరమన్నారు.

నిజాంపేట్ కార్పొరేషన్ స్థలాన్ని కాపాడే క్రమంలో మొదటి నుండి బీజేపీ చేస్తున్న పోరాటాలను ప్రజావాణిలో అడిషనల్ కలెక్టర్‌కు పూర్తిగా వివరించినట్లు తెలిపారు. ఎన్ఎంసీ స్థలం కబ్జా విషయంలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాలో నిత్యం కథనాలు వస్తున్నా సంబంధిత అధికారులు స్పందించడం లేదని, రూ. 100 కోట్ల విలువ చేసే కార్పొరేషన్ స్థలం ఎట్టి పరిస్థితుల్లో ప్రైవేటు వ్యక్తులకు అప్పగించే చర్యలు చేస్తే కఠిన ప్రతిఘటన ఎదుర్కోవాల్సి ఉంటుందని బిజెపి నేత ఆకుల సతీష్ హెచ్చరించారు. అదేవిధంగా నిజాంపేట్ సర్వే నెంబర్ 233/13, 15 ప్రభుత్వ భూములు ఆక్రమణ, అక్రమ నిర్మాణంపై ఫిర్యాదు చేశామని, దుండిగల్ సర్వేనెంబర్ 323, 453, 454 నందు 10 ఎకరాలు ప్రభుత్వ భూమి ఆక్రమించుకుని ఫామ్ హౌస్ నిర్మాణం జరగడంపై ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు గొల్ల కృష్ణ, ప్రవీణ్, శ్రీనివాస్, కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి జిల్లా పి ఈ టీ సంగం అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైనారు

**- డాక్టర్ వేల్పుల సురేందర్ కు హృదయపూర్వక అభినందనలు .**



మంథని ( ప్రశ్న న్యూస్)మంథని మండల దళిత ఉద్యమ సంఘాల నాయకులు మాట్లాడుతూ డాక్టర్ వేల్పుల సురేందర్ తన సొంత గ్రామమైన మైదుపల్లిలో నీ వేల్పుల రాజమ్మ-మారయ్య గారికి చిన్న కుమారుడు అయినా ఇతను పదవ తరగతి వరకు గవర్నమెంట్ గురుకుల పాఠశాలలో ఇంటర్మీడియట్ డిగ్రీ, బి. పి. డి, ఎం.పి.డి, ఎంఫిల్, పీ.జీ., పీ.హెచ్.డి హైదరాబాద్ ఉస్మానియా యూనివర్సిటీలో ఉన్నత విద్యను అభ్యసించి 2009లో గవర్నమెంట్ ఉద్యోగం పొందాడు. అప్పటినుండి ఇప్పటివరకు సంఘంలో చురుకుగా పాల్గొంటూ ఇతరుల సమస్యలను తన సమస్యలుగా భావించి జిల్లా అధికారుల దృష్టికి. ప్రభుత్వ యంత్రాంగం దృష్టికి తీసుకువెళ్లి పి.ఈ.టి టీచర్ల సమస్యలపై నిత్యం కేంద్రీకరించి ఇటు గవర్నమెంట్ ఉన్నత అధికారులకు పిల్లలకు ప్రభుత్వ యంత్రాంగానికి తెలియపరుస్తూ తనదైన శైలిలో పెద్దపెల్లి జిల్లాలోని అత్యధిక సేవలు అందించిన డాక్టర్ వేల్పుల సురేందర్ కి ప్రత్యేక కృతజ్ఞత అభినందనలు తెలియజేస్తూ మంథని మండల దళిత సంఘాల నాయకులు వేల్పుల గట్టయ్య , అక్కపాక సంపత్, బూడిది శంకర్, కన్నూరి ఓదెలు, మంథని లక్ష్మణ్ , ముత్యాల లింగయ్య , వేల్పుల సతీష్. అక్కపాక సది ,వేల్పుల సంపత్ , రోడ్డ రాజేశ్వరరావు పోయిల సుమన్, మంథని కుమార్, సమ్మన్న తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ యువతకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటా : బత్తుల వెంకటేష్ గౌడ్ (చింటూ )

**మేడిపల్లి మండల యువజన కాంగ్రెస్ అభ్యర్థిగా భారీ మెజారిటీతో గెలిపించండి**



మేడిపల్లి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షునిగా ప్రతిఒక్కరు నా అభ్యర్థిత్వాన్ని బలపరచండి

-నా వరుస సంఖ్య 4. ప్రతి ఒక్క యువత ఆన్లైన్ (ఐ వై సి యూత్ యాప్ )ఓటింగ్ లో పాల్గొనాలని పిలుపునిచ్చిన అభ్యర్థి బత్తుల వెంకటేష్ గౌడ్ (చింటూ ) మేడిపల్లి (ప్రశ్న న్యూస్) మేడిపల్లి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులుగా పోటీచేయడానికి ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ఆశీస్సులతో మీ మందుకు వస్తున్నానని బత్తుల వెంకటేష్ (చింటూ )తెలిపారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేడిపల్లి మండలం లోని యువత కి ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ, యువత యొక్క సమస్యలను కాంగ్రెస్ పార్టీ పెద్దల దృష్టికి తీసుకెళ్లి సమస్యలను పరిష్కరించేలా చూస్తామన్నారు, మండలం లో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తాను నిరంతరం కృషి చేస్తూ అందరిని సమన్వయం చేస్తూ యువతకి ఆదర్శప్రాయంగా ఉంటానని వెంకటేష్ గౌడ్ (చింటూ ) అన్నారు. 35 సంవత్సరాల లోపు యువత ఈనెల 14వ తేది నుండి సెప్టెంబర్ 14వ తేది వరకు ప్రతి ఒక్క యువత ఆన్లైన్ (ఐ వై సి యూత్ యాప్ ) ఓటింగ్ ద్వారా ఓటు వేసి తన అభ్యర్థిత్వాన్ని బలపరచి అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని కోరారు, యువత ప్రతి ఒక్కరు తమకి మద్దతుగా ఉండాలని, మండలం లోని యువతకు సేవచేసే అవకాశం ఇవ్వాలని కోరారు.మండలం లో యువత ఓటింగ్ లో పెద్ద సంఖ్య లో పాల్గొని తమ అమూల్యమైన సమాచారాన్ని అందించాలని బత్తుల వెంకటేష్ గౌడ్ (చింటూ ) కోరారు.

# నల్లబోలు ఇండస్ట్రీస్ భూములను ప్రభుత్వం జప్తి చేసి పేదలకు పంచాలి

**తనపై వస్తున్న ఆరోపనలను అవాస్తవం నిరూపిస్తే భూమిని వదిలి రాజకీయ సన్యాసానికి సిద్ధం మీడియాకు వివరాలు వెల్లడించిన బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కర్రె వెంకటయ్య.**


ప్రజాప్రశ్న

యాదగిరిగుట్ట మండలంలో భారీ భూ స్కాం

- కోర్టు ఆదేశాలను లెక్కచేయని కబ్జాదారులు



యాదగిరిగుట్ట (ప్రశ్న న్యూస్) మల్లాపురం గ్రామంలో గల సర్వే నంబర్ 424లో వంద ఎకరాల ప్రభుత్వ భూమిలో అక్రమంగా నిర్మించిన నల్లబోలు ఇండస్ట్రీస్ తొలగించిన భూమిని జప్తి చేసుకుని భూమిలేని నిరు పేదలకు పంచాలని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కర్రె వెంకటయ్య డిమాండ్ చేశారు. కబ్జా చేశామని నల్లబోలు ఇండస్ట్రీస్ అధినేత ధర్మారెడ్డి చేస్తున్న ఆరోపనలు అవాస్తవమని కొట్టిపారేశారు. సోమవారం యాదగిరిగుట్టలో బాధితులు మాజీ గులా ఎంపీటీసీ భర్త కర్రె వీరయ్య, ఎండీ ఖలీల్, పి. ఉపేందర్రెడ్డితో కలిసి మీడియాకు వివరాలు వెల్లడించారు. సర్వే నంబర్ 424లో 50 ఏళ్ల క్రితం భూమిని హైదరాబాద్కు చెందిన అయేషా బేగం వద్ద కొండల్ రెడ్డి కొనుగోలు చేసిన్నట్లు చూపుతున్న సరైన ఆధారాలు లేవన్నారు. కొండల్ రెడ్డి గానీ, ఆయన కుమారులకు గానీ పట్టాదారు పాసుపుస్తకం అమలు చేసుకోలేదో చెప్పాలన్నారు. కొండర్రెడ్డి అనే వ్యక్తి నుంచి కండీషనల్ మార్టిగేజ్ చేసుకున్నట్లు చెబుతున్న నల్లబోలు ఇండస్ట్రీస్ అధినేత ఎందుకు పట్టాదారు పాసు పుస్తకం చేసుకోలేకపోయాడో చెప్పాలన్నారు. భూమిలో హక్కు ఉంటే పాసు పుస్తకాలు ఎందుకు అమలు కాలేదో రహస్యం చెప్పాలన్నారు. గతంలో ఉన్న ఇద్దరు తాహసీల్దారు రామకృష్ణ, అశోక్ రెడ్డిలు, నల్లగొండ జిల్లా సబ్ రిజిస్ట్రార్ సైతం ఈ భూమిని ధర్మారెడ్డికి వర్తించదని, పాసుబుక్కులు అమలు చేయడం సాధ్యపడదని చెప్పారని ఉన్నారు. ఎస్. సర్వే నంబర్ 424లో ఆయేషాబేగం కుటుంబ సభ్యుల నుంచి వస్తున్న వారసత్వ భూమి అని, ఆమెకు సర్వహక్కుల చెందుతాయని కోర్టు నుంచి ఆర్డర్ వచ్చిందన్నారు. అసలైన పట్టాదారు వద్ద నుంచి తాముకు 50 ఎకరాలు అమ్మకపు దస్తావేజు కింద కొనుగోలు చేశామని, ధరణి రికార్డుల్లో తమ పేర్లు వస్తున్నాయని, ధరణి పట్టాదారు పాసుపుస్తకాలతో పూర్తి హక్కు తమకే ఉందన్నారు. ఎలాంటి హక్కులు లేకున్నా నల్లబోలు ఇండస్ట్రీస్ అధినేత కోర్టుకు వెళ్లాడని, కోర్టు ఆదేశాలకు వేచి చూడాలన్నారు. భూమిలో హక్కుదారు ఎవరో కోర్టే నిర్ణయిస్తుందన్నారు. కోర్టులపై తమకు గౌరవం ఉందని, కోర్టు ఆదేశాలను శిరసావహిస్తామన్నారు. చట్టప్రకారమే భూమిని కొనుగోలు చేశామని, ఒకవేళ నిజంకాదని నిరూపిస్తే భూమిని వదిలి రాజకీయ సన్యాసం తీసుకునేందుకు సిద్ధమన్నారు. నల్లబోలు ఇండస్ట్రీస్ అధినేత కొనుగోలు చేసిన 138 ఎకరాలలో 100 ఎకరాల ప్రభుత్వ భూమి అని రికార్డుల్లో సబ్ కలెక్టర్ పేరుమీదే ఉందన్నారు. వెంటనే ప్రభుత్వాధికారులు స్పందించి ఇండస్ట్రీస్ ను సీజ్ చేసి ప్రభుత్వ భూమిని స్వాదీనం చేసుకుని భూమిలేని నిరుపేదలకు పంచాలన్నారు. దీనిపై త్వరలో కార్యాచరణ ప్రకటిస్తామన్నారు. ప్రభుత్వ భూములను పేదలను పంచే వరకు రిలే నిరహార దీక్ష చేపట్టనున్నట్లు వెల్లడించారు. మూడేళ్ల క్రితం చెరువుకట్టపై దేవాలయ నిర్మాణానికి కోటి రూపాయలు ఇస్తామని నమ్మబలికి ఇప్పుడు చేతులేసిందన్నారు. దేవాలయానికి ఆయన పేరునే లిఖించామన్నారు. దేవాలయ నిర్మాణానికి వినియోగించిన కోటి రూపాయలను ఆయన తమకు చెల్లించాలన్నారు. లేనిచో ఆయన పేరును తొలగించి గ్రామ ప్రజల ముందు దోషిగా నిలబెడతామని హెచ్చరించారు.

# రైతులకు ధాన్యం బకాయిలు చెక్కులు పంపిణీ



పోలవరం (ప్రశ్న న్యూస్ ) రైతులకు ధాన్యం బకాయిల చెక్కుల పంపిణీ కార్యక్రమం రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ చేతుల మీదుగా ఏలూరులో ప్రారంభమైంది. గత ప్రభుత్వం రైతులకి రూ.1674 కోట్లు బకాయి పెట్టిందని మనోహర్ తెలిపారు. రాష్ట్రంలో ఎన్డీయే కూటమి అధికారంలోకి రాగానే రూ. వెయ్యి కోట్లు బకాయి చెల్లించినట్లు స్పష్టం చేశారు. మిగిలిన రూ.674 కోట్లు ఈ రోజు విడుదల చేశామన్నారు. రాబోయే ఖరీఫ్ సీజన్ నుంచి ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లో రైతుల ఖాతాల్లో డబ్బులు వేస్తామని ప్రకటించారు.

# మెడికల్ కాలేజి కోసం భూపరిశీలిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



యాదగిరిగుట్ట (ప్రశ్న న్యూస్) యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం మల్లాపూర్ గ్రామ రెవెన్యూ పరిధిలో 64 వసర్వే నెంబర్ లో మెడికల్ కాలేజి కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ అలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హన్మంత్ జెండగే తో కలసి భూమిని పరిశీలించారు. మెడికల్ కాలేజి కి అవసరమయ్యే 20 ఎకరాల భూమిని పరిశీలించారు.



వీరితో పాటు ఆర్డీవో,ఎమ్మార్వో,ఇతర అధికారులు, తదితరులు, స్థానికులు ఉన్నారు.

# రేణుక ఎల్లమ్మ దర్శించుకున్న ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



యాదగిరిగుట్ట (ప్రశ్న న్యూస్)యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం కాచారం గ్రామంలో శ్రీ గౌరీ రేణుక వాసవి బసవ లింగేశ్వర స్వామి కైలాసపురం ఆలయంలో అమ్మవారిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు.

లక్ష్మీ నారాయణ కళ్యాణం, నాగులపంచమి,బోనాల పండుగ ముగింపు వేడుకల సందర్భంగా విచ్చేసిన బీర్ల ఐలయ్య ని ఆలయ నిర్వాహకులు వంగపల్లి ఆంజనేయ స్వామి శాలువాతో సన్మానం చేశారు.

# దోమలు పుట్టకూడదు.. దోమలు కుట్టకూడదు





ధర్పల్లి(ప్రశ్న న్యూస్) నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండల్ గోవింద్ పల్లి గ్రామంలో డెంగ్యూ మలేరియా పై గ్రామ ప్రజలకు అవగాహన మలేరియా జిల్లా అధికారి డాక్టర్ తుకారం రాథోడ్, జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, జిల్లా వైద్య అధికారిని డాక్టర్.రాజశ్రీ ఆదేశానుసారం ధర్పల్లి మండలం గోవింద్ పల్లి గ్రామాన్ని సందర్శించడం జరిగిందని జిల్లా మలేరియా అధికారి డాక్టర్.తుకారం రాథోడ్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా మలేరియా అధికారి మాట్లాడుతూ.గత నెల 22 తేదీ నుండి ఇప్పటివరకు గ్రామంలో 11 డెంగ్యూ కేసులు నమోదు అయ్యాయి. ఇంతగా డెంగ్యూ ప్రభలించడానికి, దోమలు పెరగడానికి కారణమయ్యే స్థలాలను సందర్శించి గ్రామంలో అన్ని ప్రాంతాలు తిరుగుతూ ఎక్కడైతే వారం రోజుల నుండి నీటి నిల్వ ఉన్న నీటి ట్యాంకుల్లో,కుండీల్లో, కొబ్బరి బొండాలు,రోళ్ళు,టైర్లు, కొబ్బరి చిప్పల లో ఉన్న నీటిని తీసివేసి అక్కడ స్ప్రే చేయించి డాబాలపై, నిరుపయోగంగా ఉన్న వస్తువులను తొలగించి దోమలు పుట్టకుండా చూసుకోవలాని దోమలు పెరగకుండా, దోమలను అరికట్టేందుకు,గ్రామ అభివృద్ధి కమిటీకి, టీచర్లకు గ్రామ పెద్దలకు అంగన్వాడి టీచర్లకు ప్రజా వర్కర్లకు సలహాలు, సూచనలు ఇవ్వడం జరిగింది. ప్రభుత్వ పాఠశాల, అంగన్వాడి సెంటర్లను సందర్శించి ఉపాధ్యాయులకు, విద్యార్థులకు నిల్వ ఉన్న నీటిలో లార్వా ఎలా పెరుగుతుందో చూయించి దానిని ఎలా నిర్మించాలో, దోమలు కుట్టకుండా ఇంట్లో దోమతెర ఏర్పాటు చేసుకోవాలని దోమలు శరీరానికి కుట్టకుండా కొబ్బరి నూనె రాసుకోవాలని, సాయంత్రం పూట తలుపులు కిటికీలు మూసి ఉంచుకోవాలని విద్యార్థులకు ఉపాధ్యాయులకు అవగాహన కల్పించడం జరిగింది. అనంతరం ఆరోగ్య ఉప కేంద్రం లో నిర్వహిస్తున్న హెల్త్ క్యాంప్ సందర్శించి జ్వరంతో బాధపడుతున్న వారిని పరీక్షించి ల్యాబ్ టెక్నీషియన్ చే రక్త నమోనలు సేకరించి తగిన మందులు ఇచ్చి దోమ పుట్టకూడదు- దోమ కుట్టకూడదు అని సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా మలేరియా అధికారి డాక్టర్ తుకారం రాథోడ్, డాక్టర్ మౌనిక, సబ్ యూనిట్ ఆఫీసర్ రాజేందర్, సూపర్వైజర్ భూలక్ష్మి, ల్యాబ్ టెక్నీషియన్ స్వామి, ఏఎన్ఎం లు గంగామణి, భారతి, ఆశ లావణ్య, ఉపాధ్యాయులు గోవర్ధన్, ఉషస్విని, అంగన్వాడి లత, మాజీ ఎంపిటిసి శేఖర్, గ్రామ సెక్రెటరీ మధు, కనకం రాజేందర్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్లో నిలిచిన బోయిన్ చెరువు పనులను సత్వరమే ప్రారంభించాలి

## - ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



కూకట్ పల్లి (ప్రశ్న న్యూస్) కూకట్ పల్లి నియోజకవర్గం ఓల్డ్ బోయిన్పల్లి లో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు స్థానిక కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ తో కలిసి బోయిన్ చెరువు పరిసర ప్రాంతాలను అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ గత ప్రభుత్వం అభివృద్ధి చేసిన బోయిన్ చెరువు పనులు అర్ధాంతరంగా ఆగిపోవడంతో గుర్రపు డెక్క పేరుకు పోవడం వలన దోమలతో కాలనీవాసులు ఇబ్బందులకు గురవుతున్నారని జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ కు ఫిర్యాదు చేశామన్నారు. ఈ మేరకు ఫిర్యాదు సానుకూలంగా స్పందించిన జోనల్ కమిషనర్ అభివృద్ధి పనులకు కావలసిన నిధులను అధికారులతో చర్చించి మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. రాబోయే బతుకమ్మ, దసరా పండుగలను మరియు వినాయక చవితి ఉత్సవాలను దృష్టిలో ఉంచుకుని చెరువు పనులను ముమ్మరం చేయాలని అధికారులకు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఇర్ఫాన్, నరేంద్ర గౌడ్, మక్కల నర్సింగ్ రావు ఇజాజ్, హరినాథ్ తదితరులు పాల్గొన్నారు.

# మూసాపేట్ డివిజన్ బీజేపీ కార్యవర్గ సమావేశం

## - స్థానిక కార్పొరేటర్ కోడిచెర్ల మహేందర్



కూకట్ పల్లి (ప్రశ్న న్యూస్) కూకట్ పల్లి నియోజకవర్గం మూసాపేట్ డివిజన్ పరిధిలోని అవంతి నగర్ కాలనీ లో మూసాపేట్ డివిజన్ కార్యవర్గ సమావేశం సోమవారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా స్థానిక కార్పొరేటర్ కోడిచెర్ల మహేందర్ పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో మళ్ళీ బీజేపీ పార్టీ అధికారం చెప్పట్టడం గర్వకారణమని, పార్లమెంట్ ఎన్నికలలో మన మల్కాజ్ గిరి ఎంపీ ఈటల రాజేందర్ కు అత్యధిక మెజారిటీతో గెలిపించుకున్నామని ఆ గెలుపుకు ప్రతి కార్యకర్త కృషి మరువలేనిదని, ఈ గెలుపు కార్యకర్తలంది అనారు. బీజేపీ తెలంగాణ రాష్ట్రంలో ఎంత పటిష్టంగా ఉన్నదనే దానికి నిదర్శనం 8 పార్లమెంటు స్థానాలు మనం కైవసం చేసుకోవడమే అన్నారు. రానున్న స్థానికి సంస్థల ఎన్నికలలో అత్యధికంగా గెలుస్తున్నామన్నారు. కావున బూత్ స్థాయిలలో పార్టీని పటిష్టంగా చేయాలని కమిటీలను ఏర్పాటు చేయాలని నాయకులకు సూచించారు. కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీల పేరుతో గద్దెనెక్కి ఇప్పుడు ఆ ఊసే ఎత్తకాపోవడం హాస్యస్పద్ధం అన్నారు. ఒక వైపు నిరుద్యోగ సమస్య వెంటాడుతున్నా జాబ్ క్యాలెండర్ పేరుతో పబ్బం గడపడం యువత గమనించలన్నారు. ఇప్పటి వరకు కొత్త రేషన్ కార్డులు, పెన్షన్ కార్డుల మంజూరు చేయకపోవడం సిగ్గు చేటు అన్నారు. మరో వైపు నిరుద్యోగ భృతి అంటూ ప్రచారం చేసి మళ్ళీ నిరుద్యోగులకు నిరాసే మిగిలించారన్నారు. వృధాప్య పెన్షన్ రూ.2వనుండి రూ .4వేలు ఇస్తామని చెప్పి వృద్ధుల ఆశలు ఆడి ఆశలు చేసిందని, ఈ కాంగ్రెస్ ప్రభుత్వం రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని ప్రగల్బాలు పలికిన ముఖ్యమంత్రి ఇప్పటి వరకు కేవలం రూ.10 వైల రైతులకు కూడా పూర్తిగా చేయలేక పోవడం ప్రభుత్వ దివాలు కోరు తనానికి నిదర్శనమని, తెలంగాణ రాష్ట్ర%శీ%లో సుమారు 80 వేయిల రైతులు రుణాలు పెండింగ్ లోనే ఉన్నాయాని గుర్తు చేశారు, పీజీ సదువుకునే విద్యార్థులకు ల్యాబ్ టాప్ లు ఇస్తామని అన్నారు. రూ.1 లక్ష ఇస్తామన్నారు. కాగా ఇప్పుడు ఆ ముచ్చటనే లేదని, ప్రజా పాలనని అన్ని దరఖాస్తులు జమ చేసుకుపోయినారే తప్ప ఇంతవరకు వాటిపై చర్చ లేద, ప్రజలకు లబ్ది లేదని, మహిళ మణులుకూ ప్రతి నెల ఇస్తామన్న మహాలక్ష్మి పథకం రూ.2500, ప్రతి నెల రూ.500 గ్యాస్ అన్నారని, ప్రభుత్వాన్ని నిలదిశారు. అదేవిధంగా 200 యూనిట్ల ఉచిత కరెంటు పూర్తి స్థాయిలో అమలులేదని, అర్హులైన అనేక కుటుంబలకు లబ్ది చేకూరాలేదన్నారు. జీహెచ్ఎంసీ అభివృద్ధి కి ముష్టి రూ.10 వేల కోట్లు ఇస్తే ఎలా సరిపోతాయాని, టాక్స్ లో సింహ భాగం హైదరాబాద్ చెల్లిస్తుందని గుర్తు చేశారు. దీని మూలంగా అభివృద్ధి పనులు కుంట పడ్డాయాని నూతన సీసీ రోడ్లు నిర్మాణాలు ఆగిపోయినవి, నాలా పనులు ఆగిపోయినవి, శానిటేషన్ సమస్యలు తలెత్తాయన్నారు. దోమల బేడద సమస్యకూ పలుమార్లు అధికారులకు తెలిపిన నిమ్మకి నిరేత్తినట్టు వ్యవహారిస్తుంనరన్నారు. ఇలా చెప్పుకుంటూ పోతే కాంగ్రెస్ 420 హామీలు ఇచ్చారని, దంట్లో ఏం నెరవేర్చకపోవడంతో 420 నే హామీలు ఇచ్చారని, ప్రజలు నవ్వుకుంటున్నారన్నారు. ప్రభుత్వ పాఠశాలలు మౌలిక సదుపాయాలు లేక దయనీయ పరిస్థితులలో ఉన్నాయని, విద్యకు పెద్దపీటమేస్తానని చెప్పిన ముఖ్యమంత్రి కేవలం విద్యారంగానికి పదివేల కోట్ల కేటాయించడం శోచనీయమన్నారు. పెండింగ్ లో ఉన్న ఫీజు రియిన్బర్స్మెంట్ సుమారు రూ.6వేల కోట్లు ఉండడంతో విద్యార్థులు తమకు రియంబర్స్మెంట్ వస్తుందో రాదో దిక్కుతోచని పరిస్థితులలో ఉన్నారన్నారు. ఇదిలా ఉంటే మన ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఈ సంవత్సర%శీ%లో నిలువ నీడ లేని నిరుపేదలకు ప్రధాన మంత్రి అవాస్ యోజన పథకం కింద రూ.1 కోటి నూతన గృహలను నిర్మించేందుకు కంకణ భాద్దులై రాని, పీఎం విష్వకర్మ యోజన పథకం ద్వారా చేతి వృత్తులకూ స్కిల్ నేర్పించి రూ.3 లక్షల వరకు లోన్ సదుపాయం కల్పిస్తుందని, ప్రధాన మంత్రి ఎంప్లాయిమెంట్ పథకంతో అనేక మందికి లబ్ది చేకూరె అవకాశం ఉందని కావున నిరుద్యోగులు ఉపయోగించుకోవలాన్నారు. ఆయుష్మాన్ భారత్ పథకం ద్వారా పది రూ. 20 లక్షల వైద్య ఖర్చులు పేదలకు కేంద్ర అందిస్తుందని, ఈ పథకాలను పూర్తి గా ప్రజలలోకి తీసుకెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ఇంచార్జ్ మల్లేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శి ఎర్ర స్వామి, రమేష్ నాయర్, ఐలయ్య యాదవ్, భాస్కర్, బసవరాజ, శ్రీనివాస్, వెంకట్, శ్రీకాంత్, సతీష్ చారి, వెంకటేష్, డాకయ్య, డి శ్రీనివాస్, కిషోర్, బీజేవైఎం నాయకులు సాయి, కార్తీక్, అనిల్, మహిళా మోర్చా రాష్ట్ర నాయకులు సద్గుణ రెడ్డి, విజయ భవాని, డివిజన్ ఉపాధ్యక్షులు శోభారాజన్, రాజేశ్వరి, హేమలత, వాసవి తదితరులు పాల్గొన్నారు.

# ఫతేనగగర్ డివిజన్ లో నెలకొన్న సమస్యలపై జోనల్ కమిషనర్ కు కార్పొరేటర్ వినతి



కూకట్ పల్లి (ప్రశ్న న్యూస్) కూకట్ పల్లి నియోజకవర్గం మూసాపేట సర్కిల్ ఫతేనగర్ డివిజన్ పరిధిలోని పలు కాలనీలు, బస్తీల్లో మిగిలిన రోడ్ల కొరకు జోనల్ కమిషనర్ అపూర్వ చౌహన్ కు సోమవారం ఫతేనగర్ డివిజన్ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా డివిజన్ పరిధిలో గౌతమ్ నగర్ సమీపంలో స్మశానవాటిక లో పెండింగ్ లో ఉన్న పనుల కొరకు రూ. 2 కోట్ల నిధులు మంజూరు చేయాల్సిందిగా వినతిపత్రం అందజేశారు. ఫతేనగర్ డివిజన్ పరిధిలోని వివిధ కాలనీలు, బస్తీలలోని రోడ్ల నిర్మాణానికి భరత్ నగర్ కాలనీ ఎల్ఐజీ, దీన్ దయాల్ నగర్ జవహర్ నగర్ కాలనీ, గౌతమ్ నగర్ ఎయిర్ ఫోర్స్మ అనుకుని ఉన్న రోడ్డు, స్మశాన వాటిక లో పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకు రావాలని సతీష్ గౌడ్ కలెక్టర్ కు ఇచ్చిన వినతిపత్రం లో కిరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు కంచి బిక్షపతి, నశుఖాన్, భాగ్య, డేవిడ్, పాల్గొన్నారు.

# అనారోగ్యానికి గురైన బాధితులకు సీఎం సహాయనిధి అభయం

## - కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్



కూకట్ పల్లి(ప్రశ్న న్యూస్) కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని 121కూకట్ పల్లి డివిజన్, ప్రకాష్ నగర్ కు చెందిన మున్ని కృష్ణ నాయుడు బ్రెయిన్ స్ట్రోక్ వలన నగరంలోని సిటీ న్యూరో హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు. అనంతరం కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గొట్టిముక్కల వెంకటేశ్వర రావును సంప్రదించగా ముఖ్యమంత్రి సహాయానిదికి దరఖాస్తు చేయికోగా రూ. 60 వేలు మంజూరు అయ్యాయి. ఈ మేరకు అట్టి చెక్కును కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ చేతులమీదుగా మున్ని కృష్ణ నాయుడు భార్య లలిత, కుమార్తె జయలకు అందచేజేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బండి రమేష్ కు గొట్టిముక్కల వెంకటేశ్వర రావుకు కృతజ్ఞతలు తెలిపారు.

# పైకప్పు కూలి గాయపడిన విద్యార్థులకు మెరుగైన చికిత్స చేయించాలి

## - నంద్యాల ఎంపీ డాక్టర్. బైరెడ్డి శబరి

**నంద్యాల** నంద్యాల పట్టణంలోని సంజీవ నగర్ శాంతినికేతన్ సంకల్ప స్కూల్ నందు సోమవారం స్కూల్ పైకప్పు కూలిపడి 7 వ తరగతి 15 మంది విద్యార్థులకు గాయాలు కావడం బాధాకరమని తక్షణమే గాయపడిన విద్యార్థులకు మెరుగైన చికిత్స అందించాలని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్. బైరెడ్డి శబరి కోరారు. గాయపడిన విద్యార్థినులు, వారి తల్లిదండ్రుల ఆందోళనను స్కూల్ యాజమాన్యం గుర్తించి మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆమె కోరారు.నంద్యాల జిల్లా కేంద్రంలో విద్యార్థులకు ఇలా జరగడం ఎంతో బాధాకరమని, గాయపడిన విద్యార్థులందరికి అండగా ఉంటామని వారి తల్లితండ్రులకు ఎంపీ బైరెడ్డి శబరి భరోసా ఇచ్చారు.

# అంజుమన్ వెల్ఫేర్ సొసైటీ నూతన కమిటీ ఏర్పాటు



భద్రాద్రి బ్యూరో (ప్రశ్న న్యూస్) రాష్ట్ర ముస్లిం మైనారిటీ నాయకులు నయీమ్ ఖురేషి ఆధ్వర్యంలో అంజుమన్ వెల్ఫేర్ సొసైటీ నూతన కమిటీ ఏర్పాటు చేశారు. భద్రాద్రి జిల్లా కొత్తగూడెంలోని జిల్లా మైనారిటీ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన అంజుమన్ వెల్ఫేర్ సొసైటీ కమిటీ సభ్యులు రానున్న రోజుల్లో కమ్యూనిటీలోని ప్రజలందరి కోసమే కాకుండా అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికై పాటుపడాలని ఆకాంక్షించారు. పాత కమిటీలోని సభ్యులు నూతనంగా కమిటీలోకి వచ్చిన సభ్యులంతా మైనారిటీల కోసం కృషి చేయాలని అన్నారు. నూతన కమిటీ అధ్యక్షులుగా అమీర్ ఖాద్రి, ప్రధాన కార్యదర్శిగా ఎండి అంకుష్, కోశాధికారిగా సయ్యద్ తాజుద్దీన్, ఉపాధ్యక్షులుగా ఎండి ఖమర్, గౌరవ అధ్యక్షులుగా రంజాన్ ఖాన్, ఎస్కె దస్తగిరి, వర్కింగ్ ప్రెసిడెంట్ గా మహమ్మద్ యూసఫ్, కమిటీ సభ్యులుగా ఎండి అక్బర్, ఎండి జమాల్, సయ్యద్ ఫైజుద్దీన్, ఖాదర్, ఎండి ఉస్మాన్ పాషా, ఎండి ఫరీద్, బాబు జాని ఖాన్ మొదలైన వారు ఉన్నారు. కాగా అంజుమన్ వెల్ఫేర్ సొసైటీ సలహాదారులు చైర్మన్ గా నయీమ్ ఖురేషి, వైస్ చైర్మన్ గా ఎండి గౌస్ మొయినుద్దీన్ వ్యవహరిస్తున్నారు.

# త్వరలో కానిస్టేబుల్ పోస్టుల భర్తీ



**అమరావతి** ఆంధ్ర ప్రదేశ్ లో త్వరలోనే పోలీస్ శాఖలో కానిస్టేబుల్ పోస్టుల భర్తీ చేపడతామని డీజీపీ ద్వారకా తిరుమలరావు తెలిపారు. రాయలసీమ జిల్లాల ఎస్పీలతో డీజీపీ సమీక్ష నిర్వహించారు. 'రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న అత్యాచారాలను అరికట్టేందుకు చర్యలు తీసుకుంటాం. అలాగే గంజాయి నిర్మూలనపై ప్రత్యేక దృష్టి పెట్టాం. గంజాయి సాగు నుంచి గిరిజనులను దూరం చేసేందుకు కృషి చేస్తాం. గంజాయి లేని రాష్ట్రంగా మారుస్తాం'అని ఆయన పేర్కొన్నారు.

# సమాఖ్య లీడర్లను కార్మికులుగా గుర్తించి గౌరవ వేతనం ఇవ్వాలి



కూకట్ పల్లి (ప్రశ్న న్యూస్) కూకట్ పల్లి నియోజవర్గ నియోజకవర్గ స్థాయి లోని సమాఖ్య లీడర్లు సోమవారం మేడ్చల్, మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయు జిల్లా సహాయ కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్ పాల్గొని ఆయన మాట్లాడుతూ సమాఖ్య లీడర్లను కార్మికులుగా గుర్తించి, గౌరవ వేతనం ఇవ్వాలని అదనపు కలెక్టర్ డి. విజేందర్ రెడ్డిని కోరారు. అందుకు సానుకూలంగా స్పందించిన అదనపు కలెక్టర్ వీటిపై చర్చించి మీకు తెలియజేస్తామని హామీ ఇచ్చారు. ఈ విషయమై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించి 25సం. సమాఖ్య లీడర్ల సేవలను గుర్తించి గౌరవ వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డి.గణిత, కె.సరస్వతి,టి. అనంత లక్ష్మీ, ఎల్. లలిత కుమారి, ఎం. లత,బి. అనురాధ, ఆర్. హేమలత, ఎం. లక్ష్మీ, సంతోషిని, శోభ రాణి తదితరులు పాల్గొన్నారు

# మీకున్న అర్హతేంటి.?

ఉన్నారు. ఈ క్రమంలోనే స్మితా సబర్వాల్ చేసిన కామెంట్లపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. దివ్యాంగులపై స్మితా సబర్వాల్ చేసిన స్టేట్ మెంట్లపై వెంటనే చర్యలు తీసుకోవాలని సామాజికవేత్త వసుంధర రాష్ట్ర ఉన్నత న్యాయస్థానంలో పిల్ దాఖలు చేశారు. యూపీఎస్సీ ఛైర్మన్‌కు ఆదేశాలు ఇవ్వాలని పిటిషన్‌లో కోరారు. ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టిన ధర్మాసనం స్మితా సబర్వాల్ చేసిన వ్యాఖ్యలను సవాలు చేసేందుకు పిటిషనర్‌కు ఉన్న అర్హత ఏంటని ప్రశ్నించింది. అయితే పిటిషనర్ ఒక దివ్యాంగురాలు అని పిటిషనర్ తరపు న్యాయవాది ధర్మాసనానికి తెలిపారు. దీంతో ఈ పిటిషన్‌పై పూర్తి వివరాలతో అఫిడవిట్ దాఖలు చేయాలని హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది.ఇదిలా ఉంటే స్మితా సబర్వాల్ చేసిన వ్యాఖ్యలపై ఇప్పటికే చాలా మంది ప్రజాప్రతినిధులు, మాజీ ఐఏఎస్‌లు అభ్యంతరం వ్యక్తం చేయగా ఎంతో మంది దివ్యాంగులు రోడ్డుకెక్కి తమ నిరసన వ్యక్తం చేశారు. ఇక నెట్టింట వచ్చిన వ్యతిరేకతా అంతా ఇంతా కాదు. స్మితా సబర్వాల్ చేసిన వ్యాఖ్యలు దివ్యాంగుల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీస్తాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. సీనియర్ ఐఏఎస్‌గా ఉండి సమాజంలో ఉన్న అసమానతలను పోగొట్టేందుకు ప్రయత్నించాల్సిందిపోయి ఇలా దివ్యాంగులను వేరు చేసి మాట్లాడటంపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. కాగా సీనియర్ ఐఏఎస్‌గా ఉన్న స్మితా సబర్వాల్‌పై ఇప్పటికే కేంద్రానికి కూడా పలువురు ఫిర్యాదు చేయగా ఇప్పుడు హైకోర్టులో కూడా పిటిషన్ దాఖలు కావటంతో ఈ వివాదం ఇంకా ముదిరేలా కనిపిస్తోంది. మరి ఈ వివాదానికి ఎక్కడ ముగింపు పడుతోందనేది సర్వత్రా చర్చనీయాంశంగా మారింది.

## గట్టి టీంను రెడీ చేసుకున్న రేవంత్ చెప్పకనే చెప్పాలి.

### బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను

ఇక బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను, ఎమ్మెల్సీలను తన వైపునకు రప్పించడంలో కూడా రేవంత్ సక్సెస్ అయ్యారనే చెప్పాలి. మైండ్ గేమ్ ఆడి కొందరు నేతలను నేరుగా బీఆర్ఎస్ నుంచి పార్టీలోకి తెచ్చుకోగలిగారు. స్థానికంగా కాంగ్రెస్ నాయకత్వం నుంచి కొంత ఇబ్బందులు ఎదురయినప్పటికీ రేవంత్ రెడ్డి వారిని బుజ్జగించి మరీ పార్టీలో చేర్చుకున్నారు. జగిత్యాల వంటి చోట సీనియర్ నేత జీవన్ రెడ్డి అలక బూనినా అక్కడి నుంచి సంజయ్ కుమార్ కు పార్టీ కండువా కప్పడంలో సక్సెస్ అయ్యారు. ఇలా ఒక్కొక్కటి అధిగమిస్తూ అసెంబ్లీలో, మండలిలో కాంగ్రెస్ బలాన్ని పెంచుకుంటూ పోతున్నారు. నిత్యం ఎమ్మెల్యేలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను వెంటనే పరిష్కారానికి చూపుతూ కేసీఆర్ కు, తనకు మధ్య తేడాను చూపిస్తున్నారు. అందుకే రేవంత్ రెడ్డి రోజు రోజుకూ స్ట్రాంగ్ అవుతున్నారు. ఇక అమెరికా పర్యటనతో పెట్టుబడులు తేవడంలో సక్సెస్ అయి బీఆర్ఎస్ ప్రభుత్వానికి ఏమాత్రం తీసిపోమని నిరూపించుకోగలిగారు.

# జైలు నుంచి లెఫ్టినెంట్ గవర్నర్‌కు కేజ్రీవాల్ లేఖ

నిబంధనలను కేజ్రీవాల్ ఉల్లంఘించారంటూ జైలు అధికారులు ఆరోపిస్తున్నారు. జైలు నిబంధనల ప్రకారం కస్టడీలో ఉన్న వ్యక్తి తన వ్యక్తిగత విషయాలకు సంబంధించిన వాటిని మాత్రమే రాసే లేఖలో పేర్కొనాల్సి ఉంటుంది. కానీ ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్‌కు లేఖ రాసిన కేజ్రీవాల్ అందులే తన వ్యక్తిగత విషయం కాకుండా ఢిల్లీ ప్రభుత్వానికి సంబంధించిన విషయాలను ప్రస్తావించారు. ఆగస్ట్ 15 వ తేదీన నిర్వహించనున్న స్వాతంత్ర వేడుకల్లో సీఎం జెండా ఎగురవేయాల్సి ఉండగా ప్రస్తుతం తాను జైలులో ఉన్నందున తన తరపున ఢిల్లీ మంత్రి, ఆప్ నేత అతిషీ మార్లేనా జెండాను ఎగురవేస్తారని ఎల్జీకి రాసిన లేఖలో కేజ్రీవాల్ వెల్లడించారు.

ఇది పూర్తిగా జైలు నిబంధనలను ఉల్లంఘించడమే అవుతుందని అందుకే ఈ లేఖ బయటకు వెళ్లలేదని తీహార్ జైలు వర్గాలు వెల్లడించాయి. అయితే వినయ్ కుమార్ సక్సేనాకు కేజ్రీవాల్ రాసిన ఈ లేఖ ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ కార్యాలయానికి చేరుకోలేదు. అయినప్పటికీ అందులోని విషయాలు ఎలా బయటికి వచ్చాయి అనే విషయం ప్రస్తుతం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. దీంతో కేజ్రీవాల్ తన అధికారాన్ని దుర్వినియోగం చేస్తున్నారని జైలు అధికారులు ఆరోపిస్తున్నారు. జైలు నిబంధనలకు అనుగుణంగా ప్రవర్తించకపోతే కఠిన చర్యలు చేపట్టాల్సి ఉంటుందని తీహార్ జైలు అధికారులు పేర్కొంటున్నారు.

# ఏపీలో మహిళలకు తీపికబురు

వైసీపీ విధానాలతో ప్రభుత్వాసుపత్రులంటే ప్రజల్లో నమ్మకం పోయిందన్న చంద్రబాబు ప్రజల్లో తిరిగి నమ్మకాన్ని తీసుకురావాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని అన్నారు. మరోవైపు ఎన్టీఆర్ బేబీ కిట్లను తల్లులకు అందించాలని చంద్రబాబు అధికారులను ఆదేశించారు. శిశువులకు అవసరమైన సామాగ్రిని కిట్స్ ద్వారా పంపిణీ చేయాలన్నారు.గతంలో 2016లో టీడీపీ ప్రభుత్వం ఎన్టీఆర్ బేబీ కిట్ల పంపిణీని ప్రారంభించింది. ప్రసవం తర్వాత శిశువులకు ఇన్‌ఫెక్షన్ సోకకుండా ఉండేందుకు గానూ ఎన్టీఆర్ బేబీ కిట్ల పంపిణీ పథకాన్ని తీసుకువచ్చింది. ఈ కిట్‌లో నవజాతి శిశువులకు అవసరమైన వస్తువులను అందుబాటులో ఉంచారు. చిన్న పరుపు, చేతులు శుభ్రం చేసుకునే లిక్విడ్, బేబీ సబ్బు, పౌడర్, దోమతెర గొడుగు, న్యాప్‌కిన్లను కిట్ల రూపంలో బాలింతలు అందజేసేవారు. అయితే వైసీపీ ప్రభుత్వం కొన్నాళ్లపాటు ఈ పథకాన్ని అమలు చేసింది.
ఆ తర్వాత సరిగ్గా అమలు కాలేదనే ఆరోపణలు ఉన్నాయి.ఈ నేపథ్యంలో ఎన్టీఆర్ బేబీ కిట్లను తిరిగి పంపిణీ చేయాలని చంద్రబాబు అధికారులను ఆదేశించారు. అలాగే ప్రభుత్వం తరపున యాప్ రూపొందించి హెల్త్ కార్డు ద్వారా ప్రైవేట్ ఆసుపత్రిలో చేరిన వ్యక్తికి సంబంధించిన వివరాలు పొందుపరచాలని చంద్రబాబు సూచించారు. ఆస్పత్రిలో రోగికి అందించే వైద్య సేవలు, పరికరాలు, ఇచ్చే మందుల వివరాలను కూడా యాప్‌లో నమోదు చేయాలని అన్నారు. ఇక రాష్ట్రంలో కిడ్నీ బాధితులు ఎంతమంది ఉన్నారనే దానిపై మండలాల వారీగా వివరాలు సేకరించాలని అధికారులను చంద్రబాబు ఆదేశించారు. సీటీ స్కాన్ సర్వీసెస్‌ను అన్ని జిల్లా ఆస్పత్రులలో ఏర్పాటు చేయాలని రాష్ట్రంలో టీబీ రోగులు ఎంతమంది ఉన్నారనే దానిపై అధ్యయనం చేసి వారికి మందులు అందించాలని ఆదేశించారు.ఫీడర్ అంబులెన్సుకు సాధారణ అంబులెన్సుకు మధ్య అనుసంధానం పెంచాలన్న చంద్రబాబు డోలీ మోతలు ఇంకా కనబడుతున్నాయన్నారు. డోలీ మోతలు మళ్లీ రిపీట్ అయితే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఫీడర్ అంబులెన్స్‌లు వెళ్లగలిగినప్పటికీ సాధ్యం కాదని నిర్లక్ష్యం వహిస్తే నేరుగా తానే ప్రాంతాన్ని సందర్శిస్తానని చంద్రబాబు చెప్పారు. ఆసుపత్రుల్లో రోగులకు నాణ్యమైన బెడ్ షీట్లు అందించాలని స్పష్టం చేశారు. అలాగే నియోజకవర్గం స్థాయిలో పీపీపీ విధానంలో ఆసుపత్రి ఏర్పాటు చేస్తామని సీఎం ప్రభుత్వమే స్థలం అందిస్తుందని చెప్పారు. ప్రభుత్వ, పీపీపీ ఆసుపత్రులను ఒకే గొడుగు కిందకు తీసుకొస్తామని చెప్పారు. దేశంలోనే ఏపీ ఆసుపత్రుల పనితీరు బెస్ట్‌గా ఉండేలా పనిచేయాలని అధికారులకు సూచించారు.

# కవితకు బెయిల్ నిరాకరణ

ఆప్ నేతలు, ఢిల్లీ మాజీ మంత్రి మనీష్ సిసోడియా, ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ బెయిల్ పొందారని, బెయిల్ మంజూరు కావడానికి కవిత కూడా అర్హులరాలేనని రోహత్గీ వాదనలు వినిపించారు. ఈ కేసులో దర్యాప్తు సంస్థలైన ఈడీ, సీబీఐలకు నోటీసులు జారీ చేసి, వారి అభిప్రాయాన్ని తీసుకుంటామని జస్టిస్ గవాయి చెప్పారు.

### దర్యాప్తు సంస్థల వాదనలు విన్న తర్వాతే మధ్యంతర బెయిల్‌పై నిర్ణయం

కవితకు బెయిల్ కోసం కేటీఆర్, హరీష్ రావు ఇటీవల ఢిల్లీలో మకాం వేశారు. బెయిల్ కోసం సీనియర్ లాయర్లను, న్యాయ నిపుణులను సంప్రదించి పకడ్బందీగా వ్యవహరించారు. ఈ క్రమంలో కవిత బెయిల్ పిటిషన్ విచారణకు రాగా, ఆమెకు మధ్యంతర బెయిల్ అయినా ఇవ్వాలని ముకుల్ రోహత్గీ సుప్రీం ధర్మాసనానికి విజ్ఞప్తి చేశారు. కానీ కవితకు బెయిల్ ఇచ్చేందుకు జస్టిస్ గవాయి నిరాకరించారు. ఈ విషయంలో ముందుగా కవితను విచారించిన దర్యాప్తు సంస్థలు ఈడీ, సీబీఐ అభిప్రాయాలను తీసుకున్న తర్వాతే వాదనలు వింటామన్నారు. మధ్యంతర బెయిల్ సైతం ఇప్పుడు ఇవ్వలేమన్నారు. సుప్రీం ధర్మాసనం ఆగస్టు 20వ తేదీకి కవిత బెయిల్ పిటిషన్ విచారణ వాయిదా వేసింది. నిర్ణీత గడువులోగా ఈడీ, సీబీఐలు అఫిడవిట్ దాఖలు చేయాలని ఆదేశించారు.

### ఈ వారంలో బెయిల్ వస్తుందనుకున్న కేటీఆర్

కవితకు కచ్చితంగా బెయిల్ వస్తుందని కేటీఆర్ భావించారు. ఆమె ఆరోగ్యం బాగోలేదని మెడికల్ గ్రౌండ్స్ మీద సోదరి కవితకు బెయిల్ మంజూరు చేస్తారని బీఆర్ఎస్ శ్రేణులు సైతం ఆశగా ఎదురుచూశారు. దర్యాప్తు సంస్థల వాదనలు వినకుండా బెయిల్ ఇవ్వడం కష్టమని ధర్మాసనం పేర్కొంది. మధ్యంతర బెయిల్ సైతం ఇచ్చేదిలేదని, దర్యాప్తు సంస్థల అభిప్రాయాన్ని కోరుతూ నోటీసులు జారీ చేసింది. మరో పదిరోజుల పాటు కవిత జైల్లో ఉండనున్నారు. ఒకవేళ ఈడీ, సీబీఐలు అనుకూల అభిప్రాయాన్ని చెబితేనే కవితకు బెయిల్ లభించే అవకాశం ఉంది. ఢిల్లీ మాజీ డిప్యూటీ సీఎం మనీష్ సిసోడియాకు ఇటీవల బెయిల్ లభించింది.
పదిహేడు నెలల పాటు జైల్లో ఉన్న ఆప్ కీలక నేత బెయిల్ పై విడుదలయ్యారు. ఢిల్లీ సీఎం కేజ్రీవాల్ కు ఈడీ కేసులో బెయిల్ వచ్చింది. కానీ సీబీఐ కేసులో ఇంకా ఊరట లభించలేదు. ఢిల్లీ లిక్కర్ కేసులో అప్రూవర్లుగా మారిన వారంతా ఒక్కొక్కరుగా బెయిల్ పొందారు. నెక్ట్స్ కవితకు బెయిల్ వస్తుందని బీఆర్ఎస్ నేతలు భావిస్తున్నారు.

# చంద్రబాబుతో ప్రపంచ బ్యాంకు బృందం భేటీ

బ్యాంకు ప్రతినిధుల బృందం గత రెండు రోజులుగా అమరావతిలో పర్యటిస్తోంది. ఈ బృందంలో వరల్డ్ బ్యాంక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సీనియర్ స్పెషలిస్ట్ రఘు కేశవన్, లీడ్ ట్రాన్స్‌పోర్ట్ స్పెషలిస్ట్ గెరాల్డ్ పాల్ అలీవియర్, సీనియర్ అర్బన్ స్పెషలిస్ట్ కింగ్ యున్ షెన్, సౌత్ ఏషియా అర్బన్ ప్రాక్టీస్ మేనేజర్ అబేదాలి రజాక్ ఎఫ్.ఖలీల్ ఉన్నారు. మూడు రోజుల పర్యటనలో భాగంగా శనివారం విజయవాడ వచ్చిన ప్రపంచ బ్యాంక్ బృందం.. మధ్యాహ్నం వరకూ విజయవాడ సీఆర్డీఏ ప్రధాన కార్యాలయంలో అధికారులతో సమావేశం అయ్యారు. సీఆర్డీఏ గురించి అమరావతి ప్రాజెక్టు ప్రస్తుత పరిస్థితి గురించి అధికారులు బృందానికి వివరించారు. శనివారం మధ్యాహ్నం అమరావతిలో క్షేత్ర స్థాయిలో పర్యటించి నిర్మాణంలో ఉన్న భవనాలను పరిశీలించారు. రెండో రోజు ఆదివారం రాజధానిలోని రోడ్లను, కొండవీటి వాగు ఎత్తిపోతల పంప్ హౌస్ ను పనులను పరిశీలించడంతో పాటు విట్, ఎస్ఆర్ఎం, ఎయిమ్స్ లను పరిశీలించారు. సోమవారం (ఆగస్టు 12) సెక్రటేరియట్ లో సీఎం చంద్రబాబుతో వరల్డ్ బ్యాంక్ ప్రతినిధులు భేటీ అయ్యారు. ప్రపంచ స్థాయి రాజధానిగా అమరావతి నిర్మాణంలో ఎలా ముందుకెళ్తుందనేదానిపై వరల్డ్ బ్యాంక్ ప్రతినిధులకు సీఎం వివరించారు. ప్రపంచంలోని ఉత్తమ ప్రమాణాలు, ఆధునిక టెక్నాలజీని ఉపయోగించుకుని అమరావతి నిర్మాణం చేపడుతున్నట్లు సీఎం చంద్రబాబు వివరించారు.

# ఏపీలో మహిళలకు తీపికబురు

పారిశ్రామికాభివృద్ధి విధానం 2024-29పై రూపొందించిన ముసాయిదా విధానాన్ని పరిశ్రమల శాఖ మంత్రి టిజి.భరత్ సీఎం చంద్రబాబుకు వివరించారు.

### గత బ్రాండ్ ఇమేజ్ తిరిగి తెచ్చేలా కృషి చెయ్యాలి

ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ పరిశ్రమలకు సంబంధించి గతంలో ఏపీకి ఉన్న బ్రాండ్ ఇమేజ్ ను తిరిగి తీసుకువచ్చేందుకు కృషి చేయాలని ఆదేశించారు. రాష్ట్రంలో 15 శాతానికి పైగా వృద్ధి రేటు సాధనే లక్ష్యంగా నూతన ఇండస్ట్రియల్ పాలసీ ఉండేలా చర్యలు చేపట్టాలన్నారు. 2014-19 కాలంలో ఏపీలో పరిశ్రమల ఏర్పాటుకు సంబంధించి పలు కీలక నిర్ణయాలతో అగ్ర స్థానంలో ఉన్నామన్నారు.

### మళ్ళీ టీడీపీ పాలన నాటి పాత రోజులు రావాలన్న చంద్రబాబు

ప్రభుత్వం కల్పించే వివిధ రాయితీలు, మౌలిక సదుపాయాల కల్పన, ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ వంటి అంశాల్లో దేశంలో మొదటి స్థానంలో ఉండేవారిమని గుర్తు చేశారు. మళ్ళీ అలాంటి పరిస్థితులు కల్పించి పారిశ్రామిక వేత్తలకు ప్రభుత్వంపై ఒక నమ్మకం కలిగే రీతిలో నూతన పారిశ్రామిక విధానం రూపకల్పన చేయాలని అధికారులకు స్పష్టం చేశారు. పిపిపి, పి-4 విధానాలను నూతన విధానంలో పొందుపర్చాలని చెప్పారు.

### ఏపీలో అన్ని వనరులు.. పెట్టుబడిదారులకు చెప్పాలి

పరిశ్రమలు ఏర్పాటుకు అవసరమైన అనుమతులు వేగవంతంగా ఇవ్వగలిగితే పరిశ్రమలు త్వరగా ఏర్పాటు అవుతాయని, ఆ దిశగా కృషి చెయ్యాలని సీయం అన్నారు. దేశంలో ఏరాష్ట్రానికి లేని రీతిలో 10 ఓడరేవులు,10 విమానాశ్రయాలు, మెరుగైన రోడ్డు రవాణా సౌకర్యాలు, లాజిస్టిక్ సౌకర్యాలు పూర్తి స్థాయిలో ఏపీలో అందుబాటులో ఉన్నాయన్నారు. కావున పరిశ్రమల స్థాపనకు ముందుకు వచ్చే వారికి ఇవి ఎంతో ఆకర్షణీయంగా ఉంటాయని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

### దేశానికి ఏ పరిశ్రమ వచ్చినా అది ఏపీకే రావాలి

భారతదేశానికి కొత్తగా ఏ పరిశ్రమ వచ్చినా దానిని ఏపికి తీసుకువచ్చే విధంగా మనందరం పనిచేయాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి అధికారులకు స్పష్టం చేశారు. గతంలో కర్నాటకకు వెళ్ళి పోయిన హీరో మోటార్స్, తెలంగాణాకు వెళ్ళిపోయిన అపోలో టైర్స్ వంటి సంస్థలను మళ్ళీ ఏపీకి తీసుకువచ్చామని సియం చంద్రబాబు గుర్తు చేశారు.

### పెద్ద ఎత్తున పరిశ్రమల స్థాపన జరిగేలా పారిశ్రామిక విధానం

గ్రీన్ ఎనర్జీ, గ్రీన్ హైడ్రోజన్, ఎలక్ట్రిక్ వాహనాల తయారీ, ఆక్వా, ఆహారశుద్ధి వంటి రంగాల్లో పెద్దఎత్తున పరిశ్రమల స్థాపన జరిగేలా నూతన పారిశ్రామికాభివృద్ధి విధానం రూపకల్పన జరగాలని చంద్రబాబు చెప్పారు. ఈనెల 16న పారిశ్రామిక వేత్తలతో సమావేశం కానున్నామని, అదే విధంగా ఈనెల 23న మళ్లీ నూతన పారిశ్రామికాభివృద్ధి విధానంపై మరొకసారి సమావేశమై చర్చిద్దామని సీయం చంద్రబాబు అధికారులకు సూచించారు.

# వరంగల్ టెక్స్‌టైల్ పార్కులో కొరియా పెట్టుబడులు

కొనసాగిస్తోంది. ఈ క్రమంలోనే వరంగల్‌లోని కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్కులో పెట్టుబడులు పెట్టేందుకు కొరియన్ కంపెనీలు ఆసక్తి వ్యక్తం చేశాయి. సీఎం రేవంత్ రెడ్డి పిలుపుతో ఈమేరకు కొరియా టెక్స్‌టైల్ ఫెడరేషన్ సానుకూలంగా స్పందించింది. దక్షిణ కొరియా పర్యటనలో భాగంగా తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి.. పలు గ్లోబల్ కంపెనీల అధినేతలు, బిజినెస్ గ్రూపులతో సమావేశాలు, చర్చలు జరుపుతున్నారు. ఈక్రమంలోనే కొరియా ఫెడరేషన్ ఆఫ్ టెక్స్‌టైల్ ఇండస్ట్రీ (కోఫోటి) ఆధ్వర్యంలో జరిగిన బిజినెస్ రౌండ్ టేబుల్ సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగించారు. టెక్స్‌టైల్ రంగం విస్తృతికి తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న కార్యాచరణ స్థానిక కంపెనీలతో పాటు ప్రపంచ స్థాయి కంపెనీలకు కూడా అనుకూలంగా ఉందని సీఎం తెలిపారు. వరంగల్ మెగా టెక్స్‌టైల్ పార్కులో పెట్టుబడులకు సంబంధించిన అవకాశాలను సీఎం రేవంత్ రెడ్డి వివరించారు. యంగాన్ కార్పొరేషన్ ఛైర్మన్ కియాక్ సంగ్, కొరియా ఫెడరేషన్ ఆఫ్ టెక్స్‌టైల్ ఇండస్ట్రీ (కోఫోటి) ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్ సొయంగ్ జూ సహా 25 అగ్రశ్రేణి టెక్స్‌టైల్ కంపెనీల అధినేతలు ఈ బిజినెస్ రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి వెంట పరిశ్రమలు ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ఉన్నతాధికారులు కూడా సమావేశంలో పాల్గొన్నారు. దక్షిణ కొరియాలో సీఎం రేవంత్ రెడ్డి పర్యటన శుభారంభంగా ప్రారంభమైంది. కొరియాలోని అతిపెద్ద పారిశ్రామిక వ్యవస్థల్లో ఒకటైన ఎల్ఎస్ గ్రూప్ ఛైర్మన్ కు-జాఉన్ తో సీఎం రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు.

ప్రపంచ ప్రఖ్యాత ఎల్జీ గ్రూప్ వ్యవస్థాపకులైన ఎల్ఎస్ గ్రూప్ కుటుంబాన్ని కలవడంతోనే కొరియా పర్యటన ప్రారంభం కావడం పట్ల సీఎం రేవంత్ హర్షం వ్యక్తం చేశారు. ఎలక్ట్రిక్ కేబుల్స్, బ్యాటరీల తయారీ, గ్యాస్, ఎనర్జీ తదితర రంగాల్లో తెలంగాణలో పెట్టుబడుల విస్తరణకు ఎల్ఎస్ గ్రూప్ ఆసక్తి కనబర్చింది. ముఖ్యమంత్రి గారి ఆహ్వానం మేరకు ఎల్ఎస్ గ్రూప్ ఉన్నత స్థాయి బృందం త్వరలోనే తెలంగాణను సందర్శించనుంది. ఇప్పటికే అమెరికాలో సాగిన రేవంత్ రెడ్డి పర్యటన ఫలప్రదంగా ముగిసిన విషయం తెలిసిందే. సుమారు 19 కంపెనీలు తెలంగాణ ప్రభుత్వంతో కలిసి పని చేసేందుకు అవగాహన ఒప్పందాలు చేసుకున్నాయి. ఫలితంగా రాష్ట్రానికి 31,532 కోట్ల పెట్టుబడులతో పాటు 30,750 కొత్త ఉద్యోగాలు రానున్నాయి.

# సీతారామ ప్రాజెక్టు ఘనత మాదంటే మాది

కోట్ల నుంచి రూ.18,000 కోట్లకు పెంచారని అంటున్నారు. ఎన్ని సమస్యలు ఎదురైనా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాజెక్టును పూర్తి చేస్తోందన్నారు.

### కేసీఆర్ విజయాలను కాంగ్రెస్ తనవిగా చెప్పుకుంటోందన్న హరీష్ రావు

సీతారామ ప్రాజెక్టు బీఆర్ఎస్ కష్టానికి ప్రతిఫలమని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. కేసీఆర్ సాధించిన విజయాలను మీవిగా చెప్పుకోవడానికి తాపత్రయం పడుతున్నారని మండిపడ్డారు. ఎనిమిది నెలల కాలంలో ఒక్క మంచి పని కూడా చేయలేదన్నారు.

సీతారామ ప్రాజెక్టు నిర్మాణం కోసం మేం కృషి చేస్తుంటే ఇదే కాంగ్రెస్ నాయకులు కోర్టుల్లో కేసులు వేశారు అప్పుడు బీఆర్ఎస్‌లో మంత్రిగా ఉన్న తుమ్మల నాగేశ్వర్ రావు మాట మార్చారున్నారు. సీతారామ ప్రాజెక్టు నిర్మాణం బీఆర్ఎస్ పార్టీ ఘనత కాదని తుమ్మలను గుండెల మీద చేయి వేసుకోని చెప్పాలని సవాల్ చేశారు. కేసీఆర్ లేకుండా ఉంటే అంత గొప్పగా సీతారామ ప్రాజెక్టుకు రూపకల్పన జరిగేది కాదని సీతారామ కేసీఆర్ కల ఇది ఆయన కృషి ఫలితం అని స్పష్టం చేశారు.

### బీఆర్ఎస్ హయాంలోనే 90 శాతం ప్రాజెక్టు పని పూర్తి

బీఆర్ఎస్ హయాంలో 90 శాతం ప్రాజెక్టు పూర్తయిందని హరీష్ రావు లెక్కలు చూపించారు. పంపులు, మోటార్లు కూడా అప్పుడే పెట్టాం.

సబ్ స్టేషన్ల నిర్మాణం కూడా బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలోనే జరిగింది. ఇది అందరికీ తెలుసు. ఇదంతా కాంగ్రెస్ ప్రభుత్వం చేసినట్లు ప్రజలను నమ్మించడం పొరపాటన్నారు.

మీ పరిపాలనలో నిర్మించినప్పుడు మీ ఘనతగా చెప్పుకుంటే మాకు అభ్యంతరం లేదు. ఇతరుల ఘనతను తమ ఘనతగా చెప్పుకునే దరిద్రం నుంచి బయటకు రావాలని హరీశ్‌రావు సలహా ఇచ్చారు. మొత్తంగా పదిహేనో తేదీన రేవంత్ రెడ్డి ప్రారంభించనున్న సీతారామ ప్రాజెక్టు మరింత రాజకీయ దుమారం రేగడం ఖాయంగా కనిపిస్తోంది.

# తెలంగాణలో హ్యుందాయ్ కొత్త మెగా టెస్టింగ్ సెంటర్

మెగా టెస్టింగ్ సెంటర్‌లో ఆటోమేటివ్ టెస్ట్ ట్రాక్ సదుపాయంతో పాటు అత్యాధునిక టెస్ట్ కార్ల తయారీ సౌకర్యం (ఈవిలతో సహా) ఉంటుంది. తెలంగాణలో హ్యుందాయ్ మెగా టెస్టింగ్ సెంటర్ ఏర్పాటు ద్వారా అనుబంధ సంస్థలు కూడా రానున్నాయి. తద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగానూ భారీగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరగనున్నాయి.మెగా టెస్టింగ్ సెంటర్ ఏర్పాటుతో పాటు.. హైదరాబాద్‌లో ఇప్పటికే ఉన్న ఇంజినీరింగ్ కేంద్రాన్ని ఆధునీకరించి, విస్తరించడానికి కూడా పెట్టుబడులు పెట్టనున్నట్లు హ్యుందాయ్ మోటార్స్ తెలిపింది. తెలంగాణలో ఇప్పటికే ఉన్న ఇంజనీరింగ్ సెంటర్ విస్తరణతో పాటు కొత్తగా మెగా టెస్టింగ్ సెంటర్ ఏర్పాటు చేయడం ఆసియా పసిఫిక్ ప్రాంతంలో తమ వ్యాపార విస్తరణకు ఎంతో కీలకమని హ్యుందాయ్ మోటార్స్ ప్రతినిధులు తెలిపారు. ఇలాంటి అవకాశం కల్పించిన సీఎం రేవంత్ రెడ్డికి హ్యుందాయ్ ప్రతినిధులు కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రపంచ దిగ్గజ కంపెనీలు పెట్టుబడులు పెట్టేందుకు అనుకూలమైన వాతావరణం, ప్రభుత్వం విధానాలు తెలంగాణలో ఉన్నాయని ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి గుర్తుచేశారు. హ్యుందాయ్ మోటార్స్ సంస్థ ప్రతినిధులతో జరిగిన సమావేశంలో సీఎంతో పాటు పరిశ్రమలు, ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ఉన్నతాధికారులు కూడా ఉన్నారు.

# 15 నుంచి గ్రామ రెవెన్యూ సదస్సులు

- రెవెన్యూశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్పీ సిసోడియా
- 45 రోజుల పాటు నిర్వహణ .. మరో 45 రోజుల్లో పరిష్కారం
- భూ కబ్జాలు, రీ సర్వేతో వచ్చిన కష్టాలూ చెప్పుకోవచ్చు
- ప్రజల నుంచి 5 కేటగిరీల్లో పిటిషన్ల స్వీకరణ
- ఆర్టీజీఎస్ పరిధిలో ప్రత్యేక విభాగంతో పర్యవేక్షణ
- ఎవరెవరు పాల్గొంటారు గ్రామ సదస్సులో...

1.తహసీల్దార్, 2.రెవెన్యూ ఇన్‌స్పెక్టర్, 3.గ్రామ రెవెన్యూ అధికారి, 4. మండల సర్వేయర్, 5. దేవదాయ, వక్ఫ్ శాఖల ప్రతినిధులు, 6. రిజిస్ట్రేషన్‌శాఖ అధికారి, 7.అటవీ శాఖ అధికారి పాల్గొంటారు. సున్నితమైన భూసమస్యలపై సదస్సులు నిర్వహిస్తున్నందున కార్యక్రమం పూర్తయ్యేవరకు పోలీసులతో భద్రత ఏర్పాటు చేస్తారు.జగన్ ప్రభుత్వం రాష్ట్రంలో పెట్టిన భూ వివాదాల చిచ్చును పరిష్కరించేందుకు చంద్రబాబు ప్రభుత్వం నడుం బిగించింది. 'ప్రజల వద్దకే పాలన' తరహాలో ప్రతి గ్రామంలో రెవెన్యూ సదస్సులు నిర్వహించాలని నిర్ణయించింది. ఎక్కడికక్కడ అధికారులు భూ సమస్యలను తెలుసుకుంటారు. ఆగస్టు 15వ తేదీ నుంచి 45 రోజులపాటు ఈ కార్యక్రమం జరుగుతుంది. మరో 45 రోజుల్లో సమస్య పరిష్కారంపై దృష్టి సారిస్తారు. గత ఐదేళ్లలో భారీగా భూ అక్రమాలు జరిగాయి. పేదలు, బడుగువర్గాలు, అణగారిన వర్గాల భూములను వైసీపీ నేతలు దౌర్జన్యంగా ఆక్రమించుకొని రికార్డులను తారుమారుచేసి వారికి నరకం చూపించారు. ఇదేమిటని అడిగితే సమాధానం చెప్పే దిక్కులేదు. ఉద్దేశపూర్వకంగా వెబ్‌ల్యాండ్‌లో చిన్న, చిన్న మార్పులు చేసి ప్రజలను హింసించారు. కొత్త ప్రభుత్వం వచ్చాక స్వీకరిస్తోన్న వినతిపత్రాల్లో సగానికిపైగా భూ వివాదాలపైనే ఉంటున్నాయి. జగన్, ఆయన అనుయాయులు చేసిన పాపాలు సరిదిద్దకపోతే గ్రామాల్లో అరాచకం ప్రబలుతుందని, పేదల నోటికాడి ముద్దను తీసేసినట్లవుతుందని భావించిన ప్రభుత్వం తక్షణమే ఆ సమస్యల పరిష్కారానికి నడుం బిగించింది. 45 రోజులపాటు ఊరూరు తిరిగి అధికార యంత్రాంగాన్ని మోహరించి ఎక్కడికక్కడే సమస్యలు తెలుసుకోవడం, ఆ తర్వాత 45 రోజుల్లో వాటికి పరిష్కారం చూపడం...ఇదే ప్రస్తుత టార్గెట్. ఈ నెల 15న మంత్రులు లాంఛనంగా గ్రామ రెవెన్యూ సదస్సులు ప్రారంభిస్తారు. ఆ తర్వాత 16నుంచి సెప్టెంబరు నెలాఖరు వరకు అంటే 45 రోజుల పాటు సదస్సులు నిర్వహించనున్నారు. జిల్లాలు, మండలాల వారీగా గ్రామాల్లో సదస్సుల నిర్వహణ తేదీలను 13నాటికే ఖరారు చేయాలని కలెక్టర్లను ప్రభుత్వం ఆదేశించింది. సదస్సుల నిర్వహణ, పర్యవేక్షణ కోసం ప్రతి జిల్లాకు ఓ సీనియర్ ఐఏఎ?సను ప్రత్యేక అధికారిగా నియమిస్తారు. జేసీ నోడల్ అధికారిగా వ్యవహరించనున్నారు. ఈ సదస్సుల్లో జిల్లా మంత్రులు, ఎంపీ, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, జడ్పీ చైర్మన్, సభ్యులు, మండల, గ్రామ ప్రజాప్రతినిధులు పాల్గొనేలా కలెక్టర్‌లు తగిన చొరవ తీసుకోవాలని రెవెన్యూశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్పీ సిసోడియా ఆదేశించారు.

# ఘోర రోడ్డు ప్రమాదంలో ఐదుగురు విద్యార్థులు మృతి



**చిత్తూరు** తిరుత్తణి సమీపంలోని కనకమ్మసత్రం పక్కనే ఉన్న రామంచేరి గ్రామ సమీపంలో ట్రక్కు, కారు ఢీకొనడంతో ఐదుగురు అక్కడికక్కడే మృతి చెందారు. తీవ్రంగా గాయపడిన ఇద్దరు వ్యక్తులను తిరువళ్లూరు ప్రభుత్వ ఆసుపత్రిలోని ఇంటెన్సివ్ కేర్ యూనిట్లో చేర్చారు. చెన్నై-తిరుపతి జాతీయ రహదారిపై తిరువళ్లూరు జిల్లా కనకమ్మసత్రం పక్కనే ఉన్న రామంచేరి గ్రామ సమీపంలో ఆదివారం సాయంత్రం 6.30 గంటల సమయంలో చెన్నై నుంచి తిరుత్తణి వైపు వస్తున్న లారీ, ఎదురుగా వస్తున్న కారు ఢీకొన్నాయి. ఈ ఘటనలో కారులో ప్రయాణిస్తున్న చెన్నైకి చెందిన ఏడు మంది ప్రైవేట్ కాలేజీ విద్యార్థుల్లో ఐదు మంది అక్కడికక్కడే మృతి చెందారు. ఇద్దరు గాయపడ్డారు.గాయపడిన ఇద్దరిని తిరువళ్లూరు ప్రభుత్వ ఆసుపత్రిలోని ఇంటెన్సివ్ కేర్ యూనిట్లో చేర్చి చికిత్స అందిస్తున్నారు. సమాచారం అందుకున్న కనకమ్మసత్రం పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని కారు శిథిలాలలో చిక్కుకున్న వారి మృతదేహాలను వెలికితీసి పోస్టుమార్టం నిమిత్తం తిరువళ్లూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# వణుకుతున్న అలుమూరు ఆసుపత్రికి రోగులు పరుగులు


**కోవ్వూరు** పశ్చిమ గోదావరి పెనుమంట్ర మండలంలోని పలు గ్రామాల్లో జ్వరాలు, జలుబు, దగ్గు తదితర రుగ్మ తలతో బాధపడుతున్న వారి సంఖ్య ఎక్కువగా ఉంది. ముఖ్యంగా రక్తఫలకాలు క్షీణించి ప్రైవేటు ఆసుపత్రులకు పరుగులు తీస్తున్నారు. ఆలమూరు గ్రామంలో ఈ సమస్య మరీ తీవ్రంగా కనిపిస్తోంది. పెద్ద సంఖ్యలో స్థానిక, సమీప పట్టణ ప్రైవేటు ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. గ్రామం నుంచి వైద్యం కోసం ఓ ప్రైవేటు ఆసుపత్రికి వెళ్లిన వారిలో 11 మందికి పరీక్షలు చేయగా ఏడుగురికి ప్లేట్ లెట్లు భారీగా క్షీణించినట్లు గుర్తించి చికిత్స అందిస్తున్నారు. సుమారు నెల రోజుల కిందట కురిసిన వర్షాలకు స్థానిక ఎస్సీ ప్రాంతంలో నీరు నిలిచి మురుగు నీరు జత కలవడంతో పారిశుద్ధ్య సమస్య తలెత్తింది. ఈ సమయంలో ప్రారంభమైన అనారోగ్య సమస్యలు క్రమంగా పెరుగుతూ వచ్చాయి. ఇటీవల కురిసిన వర్షాలతో సమస్య మరీ జటిలంగా మారింది. స్థానికంగా వైద్య శాఖ చేసిన పరీక్షల్లో డెంగీ కేసును గుర్తించగా వైద్యం చేయించుకొని కోలుకోవడం జరిగింది. ఈ క్రమంలోనే జ్వరాల కేసులు పెరగడం, విపరీతమైన నీరసంతో బాదపడుతున్న వారు ఎక్కువగా వె ఉన్నారు. దీంతో భయపడి ప్రైవేటు ఆసుపత్రుల్లో వేలాది రూపాయలు వెచ్చించి వైద్యం పొంది బయట పడుతున్నారు. స్థానికంగా ఆదివారం ఒక్కరు మృతి చెందడంతో ప్రజల్లో మరింత భయం వ్యక్తమవుతోంది. తొలుత పారిశుద్ధ్యంపై నిర్లక్ష్యం చేసిన పంచాయతీ ఆ తర్వాత పరుగులు పెట్టింది. అప్పటికే పరిస్థితి చేయి దాటిపోయింది. ఇక్కడి మురుగు సమస్యపై మండల పరిషత్తు సమావేశంలోనూ చర్చకు వచ్చింది. ప్రస్తుతం వైద్య శాఖ అధికారులు ఇంటింటా సర్వేతోపాటు వైద్య శిబిరం నిర్వహిస్తున్నారు.

# రజనీకాంత్‌తో నటించడం అంటే..

# జ్వరం వచ్చేసింది

## - వేట్టయ్యన్ హీరోయిన్ దుషార విజయన్






సూపర్‌స్టార్ రజనీకాంత్ హీరోగా దర్శకుడు టీజే జ్ఞానవేల్ రూపొందిస్తున్న 'వేట్టయ్యన్'లో యువ నటి దుషార విజయన్ ఛాన్స్ దక్కించుకుంది. ఇటీవలే సినిమాలో తన పార్ట్ షూటింగ్ కంప్లీట్ చేసుకోగా డబ్బింగ్ కూడా పూర్తి చేసింది. ఈ అవకాశంపై ఆమె స్పందించింది. తాజాగా ఓ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆమె మాట్లాడుతూ అ షూటింగ్ సమయంలో జరిగిన తన అనుభవాలను పంచుకుంది. 'వేట్టయ్యన్' చిత్రంలో తలైవర్‌తో కలిసి నటించాననే గర్వంతో పాటు భయం ఏర్పడింది. షూటింగ్‌కు ముందు రోజు ఏకంగా జ్వరమే వచ్చింది. ఆయనతో కలిసి నటించే సమయంలో ఒక వైపు జ్వరం, మరోవైపు ముచ్చెమటలు పట్టాయని తెలిపింది. పట్టరాని సంతోషం.. మరోవైపు భయం, ఆందోళన. ఈ రెండింటిని ఏక కాలంలో అనుభవించాను. అలాంటి మానసికస్థితిలో రజనీతో కలిసి నటించాను. ఇది ఒక కలగానే ఉంది. అలాగే, ఫహద్ ఫాజిల్‌తో కలిసి 'వేట్టయ్యన్' కోసం కలిసి చేయడం కూడా గొప్ప అనుభూతిగా ఫీలవుతున్నాను. అందుకే 'రాయన్' తరహాలోనే 'వేట్టయ్యన్' మూవీ కూడా నా కెరీర్‌లో నిలిచిపోతుంది' అని పేర్కొన్నారు. 'బోదై ఏరి బుద్ధి మారి' చిత్రం ద్వారా 2019లో చిత్ర పరిశ్రమలో అడుగుపెట్టింది నటి దుషారా విజయన్. ఆ తరువాత పా.రంజిత్ దర్శకత్వం వహించిన 'సార్పట్టా పరంబరై' చిత్రంతో నటిగా మంచి పేరు తెచ్చుకోవడంతో అవకాశాలు వరుస కట్టాయి. అలాగే 'నక్షత్రం నగర్గిరదు', 'కళువేత్తి మూర్కన్', 'అనీతి' వంటి చిత్రాల్లో నటించింది ఇటీవలే ధనుష్ హీరోగా వచ్చిన 'రాయన్' చిత్రంలో కీలక పాత్ర పోషించింది. ప్రస్తుతం రజనీకాంత్ హీరోగా తెరకెక్కుతున్న 'వేట్టైయాన్' లో, విక్రమ్ 'వీర ధీర శూరన్' చిత్రంలోనూ నటిస్తోంది.

# స్త్రీ-2 అడ్వాన్స్ బుకింగ్స్‌లో రికార్డు

## - స్టార్ హీరోల సినిమాలను మించి అంచనాలు




రాజ్‌కుమార్ రావు, శ్రద్ధా కపూర్ జంటగా అమర్‌కౌశిక్ తెరకెక్కించిన కామెడీ హారర్ చిత్రం 'స్త్రీ 2' . ఆగస్టు 15న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకురానుంది. ఇప్పుడు దీనికి సంబంధించిన ఓ వార్త ప్రస్తుతం బాలీవుడ్‌లో చర్చనీయాంశంగా మారింది. హిందీలో అడ్వాన్స్ బుకింగ్స్‌లో స్టార్ హీరోల సినిమాలను దాటేసింది. తాజాగా 'స్త్రీ 2' సినిమాకు అడ్వాన్స్ బుకింగ్స్ ఓపెన్ చేయగా.. బాలీవుడ్‌లో 'ఫైటర్', 'కల్కి 2898 ఏడీ'ల అడ్వాన్స్ బుకింగ్స్‌ల కలెక్షన్లను అది దాటేసింది. ఇప్పటివరకు రూ.20 కోట్లకు పైగా వచ్చినట్లు చిత్రబృందం పేర్కొంది. ఇదిలాగే కొనసాగితే.. తొలిరోజు కలెక్షన్లు కూడా ఈ సినిమాలను దాటేయడం ఖాయమని ట్రేడ్ వర్గాలు పేర్కొంటున్నాయి. బాలీవుడ్‌లో ఆగస్టు 15న విడుదల కానున్న చిత్రాలన్నిటి అడ్వాన్స్ బుకింగ్స్ కంటే 'స్త్రీ 2'కే ఎక్కువ రావడం విశేషం. 'స్త్రీ 2' విషయానికొస్తే.. ఒకవైపు భయపెడుతూనే మరోవైపు నవ్వుల్లో ముంచెత్తేవిధంగా తెరకెక్కించారు. 2018లో వచ్చిన 'స్త్రీ' మూవీకి ఇది సీక్వెల్. ఆగస్టు 15న ప్రేక్షకుల ముందుకురానుంది. అయితే ఇటీవల విడుదలైన మూవీ ట్రైలర్ సినీప్రియుల్ని ఎంతగానో ఆకట్టుకుంది. దీనితో ఈ సినిమాపై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు పెరిగాయి. చిత్రబృందం అభిమానుల కోసం ఆగస్టు 14న ప్రత్యేక ప్రివ్యూ షోలను ప్రదర్శిస్తున్నట్లు వెల్లడించింది.

# మళయాళ బ్యూటీల

# నటపథం

## పాత్ర చిన్నదైనా నటనకు సై





మలయాళ చిత్రపరిశ్రమకు చెందిన పలువురు యువ హీరోయిన్లు తమిళ చిత్రాల్లో నటించేందుకు ఏమాత్రం వెనుకంజ వేయడం లేదు. హీరో, దర్శకుడు, నిర్మాత, నిర్మాణ సంస్థ, ఆ సినిమాలో నటించే సహ నటీనటులు ఎవరు? ఇలా ఏ ఒక్క అంశాన్ని పరిగణనలోకి తీసుకోకుండా, స్టోరీకి అధిక ప్రాధాన్యత నిస్తున్నారు. ఆ పాత్ర చిన్నదా? పెద్దదా? అనే విషయాన్ని కూడా వారు పట్టించుకోవడం లేదు.ఈ విషయంలో నిఖిలా విమల్ , అన్నా బెన్, రజీషా విజయన్, పార్వతి తిరువోతులను ప్రధానంగా చెప్పుకోవచ్చు. 'వాళై' (÷ఎజీజీళిరజీతి) చిత్రంలో నటించిన నిఖిల, 'కొట్టుకాలి' మూవీలో నటించిన అన్నా బెన్ , తంగలాన్ సినిమాతో పార్వతి అచ్చం గ్రామీణ మహిళలుగా మారి తమ నటనతో ప్రాణం పోస్తున్నారు. ఈ సినిమాలు విడుదలైన తర్వాత ఈ ముగ్గురు యువ హీరోయిన్లు తమ పాత్రల్లో జీవించారంటూ ప్రతి ఒక్కరూ ప్రశంసిస్తారని ఆయా చిత్ర యూనిట్ సభ్యులు విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు.సాధారణంగా తమిళ చిత్రపరిశ్రమలో ఇతర భాషలకు చెందిన హీరోయిన్లు ఆధిపత్యం చెలాయిస్తుంటారు. కోలీవుడ్ దర్శకులు సైతం అందానికి ప్రాధాన్యత ఇవ్వకుండా నటీనటుల ప్రతిభకు పెద్దపీట వేసి హీరోయిన్లను ఎంపిక చేస్తుంటారు. ఆ కోవలోనే మాలీవుడ్‌కు చెందిన యువ కథానాయికలకు దర్శకులు అవకాశాలు ఇస్తున్నారనే టాక్ వినిపిస్తుంది. అలా వచ్చిన అవకాశాన్ని కూడా ఈ యువ హీరోయిన్లు సద్వినియోగం చేసుకుంటూ సినీ రంగంలో స్థిరపడిపోతున్నారు.

# నిర్మాత నీహారికకు మహేశ్‌బాబు అభినందనలు

## త్వరలోనే కమిటీ కుర్రోళ్లు సినిమా చూస్తానని హామీ


ఇటీవల థియేటర్లలో విడుదలై మంచి పాజిటివ్ టాక్ తెచ్చుకున్న చిత్రం 'కమిటీ కుర్రోళ్ళు'మౌత్




టాక్ బాగా వస్తుండడంతో బాక్సాఫీస్ దగ్గర మంచి వసూళ్లను రాబట్టుకుంటోంది. మంచి ఫ్యామిలీ స్టోరీతో కుటుంబ ప్రేక్షకులను, యవతను బాగా ఆకట్టుకున్న ఈ చిత్రం బ్లాక్‌బస్టర్ హిట్ టాక్‌ను సొంతం చేసుకుని వీలేజ్ హ్యాపీడేస్ అనే పేరును సంపాదించుకోవడం విశేషం. మెగా డాటర్ నిహారిక కొణిదెల సమర్పణలో పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ ఎల్.ఎల్.పి, శ్రీరాధా దామోదర్ స్టూడియోస్ బ్యానర్స్‌పై ఈ చిత్రం రూపొందగా యదు వంశీ దర్శకత్వం చేశారు. విడుదలైన ప్రతి చోటా సినిమాకు ప్రేక్షకులు, విమర్శకుల ప్రశంసలతో పాటు సినీ సెలబ్రిటీల అప్రిషియేషన్స్ కూడా అందుకుంటోంది. తాజాగా సూపర్ స్టార్ మహేష్ 'కమిటీ కుర్రోళ్ళు' చిత్ర యూనిట్‌ను సోషల్ మీడియా ద్వారా అభినందించారు. 'కమిటీ కుర్రోళ్ళు' సినిమాకు సంబంధించి మంచి విషయాలు విన్నాను. తొలి చిత్రంతో నిర్మాతగా సక్సెస్‌గా సాధించిన నిహారిక కొణిదెలకు అభినందనలు. సినిమాలో సక్సెస్‌లో భాగమైన చిత్ర యూనిట్‌కు అభినందనలు. సినిమాను త్వరలోనే చూస్తాను' అంటూ మహేష్ తెలియజేశారు.కమిటీ కుర్రోళ్ళు' చిత్రంలో సీనియర్ నటీనటులతో పాటు 11 మంది హీరోలు, నలుగురు హీరోయిన్స్‌ను తెలుగు సినిమాకు పరిచయం చేస్తూ మేకర్స్ చేసిన ఈ ప్రయత్నాన్ని అభినందిస్తూ ప్రేక్షకులు సినిమాను ఆదరించారని ..రానున్న రోజుల్లో కలెక్షన్స్ మరింత పెరుగుతాయని ట్రేడ్ వర్గాలంటున్నాయి.



# కంగువ ట్రైలర్ విడుదల



కోలీవుడ్ స్టార్ హీరో సూర్య నటిస్తోన్న పీరియాడిక్ యాక్షన్ డ్రామా ప్రాజెక్ట్ కంగువ. సూర్య 42వ ప్రాజెక్ట్‌గా వస్తోన్న ఈ మూవీకి శివ దర్శకత్వం వహిస్తున్నాడు. మూవీ లవర్స్ ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న కంగువ ట్రైలర్ రానే వచ్చింది. మేకర్స్ నేడు ట్రైలర్‌ను లాంచ్ చేశారు. ఓ రహస్యమైన ద్వీపంలో గిరిజనులందరినీ నియంత్రించేందుకు క్రూరమైన అధిరన్, అతని గ్యాంగ్ దురాగతాలతో మొదలైంది.బాబీ డియోల్‌ను మునుపెన్నడూ చూడని అవతార్‌లో శక్తివంతమైన పాత్రలో కనిపిస్తుండగా.. అతడి గ్యాంగ్ నుంచి అమాయక ప్రజలను రక్షించేందుకు సూర్య ఎంట్రీ ఇచ్చే సన్నివేశాలు రోమాలు నిక్కపొడుచుకునేలా సాగుతూ సినిమాపై అంచనాలు అమాంతం పెంచేస్తున్నాయి. కంగువలో బాలీవుడ్ భామ దిశాపటానీ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోండగా.. బాబీ డియోల్ ఉధిరన్ పాత్రలో నటిస్తున్నాడు. కంగువ రెండు పార్టులుగా రాబోతుండగా.. కంగువ పార్టు 1 ప్రపంచవ్యాప్తంగా అక్టోబర్ 10న గ్రాండ్‌గా విడుదల కానుంది. ఇప్పటికే లాంచ్ చేసిన కంగువ గ్లింప్స్ వీడియో, పోస్టర్లు సినిమాపై సూపర్ హైప్ క్రియేట్ చేస్తున్నాయి. ఈ చిత్రాన్ని స్టూడియో గ్రీన్-యూవీ క్రియేషన్స్ సంయుక్తంగా తెరకెక్కిస్తున్నాయి. ఈ మూవీకి రాక్ స్టార్ దేవీ శ్రీ ప్రసాద్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. ఈ చిత్రాన్ని నైజాం ఏరియాలో పాపులర్ టాలీవుడ్ ప్రొడక్షన్ హౌస్ మైత్రీ మూవీ మేకర్స్ విడుదల చేస్తోంది.

# హైదరాబాద్‌లో అక్రమ కట్టడాలపై హైడ్రా పిడుగు

- వరుస కూల్చివేతలు, కబ్జాదారులకు షాకులు
- అధికారుల అవినీతితోనే ఏర్పడ్డ అక్రమ నిర్మాణాలు
- ఎమ్మెల్యే అడ్డుపడ్డ లెక్కచేయని హైడ్రా కమిషనర్



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** హైదరాబాద్‌లో గత వారం రోజులుగా అక్రమ నిర్మాణాలను విస్తృతంగా కూల్చివేస్తున్నారు. చెరువుల బఫర్ జోన్లలో నిర్మిస్తున్న వాటిని నాలాలుకబ్జా చేసిన వాటిని కూల్చివేస్తున్నారు. గతంలో గ్రేటర్ హైదరాబాద్ అధికారులే ఆ పని చేసేవారు. ఇటీవలి అసెంబ్లీ సమావేశాల్లో హైడ్రా పేరుతో ప్రత్యేక వ్యవస్థను తీసుకు వచ్చారు. హైడ్రా అంటే హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అస్సెట్స్ ప్రొటెక్షన్ ఏజెన్సీ . హైదరాబాద్ పరిధిలో ప్రభుత్వ ఆస్తులు కబ్జా చేసి నిర్మాణాలను కూల్చి వేయడం ప్రభుత్వ ఆస్తుల సంరక్షణకు దీన్ని ఏర్పాటు చేశారు.

### - గత అసెంబ్లీ సమావేశాల్లో హైడ్రా చట్టం ఆమోదం

గత కొద్ది రోజులుగా ఆక్రమణలపై హైడ్రా అధికారులు విరుచుకుపడుతున్నారు.

రాజేంద్రనగర్ పరిధి శివరాంపల్లిలో చెరువును ఆక్రమించిన ప్లాట్లు వేసి నిర్మాణాలు చేపట్టారు. వాటిని కూల్చి వేస్తున్నారు. గాజుల రామారం చింతలచెరువు బఫర్ జోన్‌లో 52అక్రమ నిర్మాణాలను హైడ్రా అధికారులు కూల్చివేశారు. జూబ్లీహిల్స్ నందగిరిహిల్స్ లేఅవుట్‌లోని పార్కు స్థలంలో అక్రమ నిర్మాణాలను సైతం హైడ్రా సిబ్బంది తొలగించారు. పార్కు స్థలంలో పాన్, కిరాణ దుకాణాలు, మరుగుదొడ్లు నిర్వహిస్తున్నారు. తాజాగా రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని శివరాంపల్లి లో 18 ఎకరాల చెరువు లో కబ్జా కు గురైన 5 ఎకరాలలో నిర్మించిన అక్రమ కట్టడాలను కూల్చేశారు. మజ్లిస్ ఎమ్మెల్యే అడ్డుకున్నా వదిలి పెట్టలేదు.

### - ఆక్రమణలపై విరుచుకుపడుతున్న హైడ్రా కమిషనర్ రంగనాథ్

జీహెచ్ఎంసీ పరిధిలో చెరువులు, కుంటలు అన్నీ కలిపి 400కుపైగా ఉన్నాయి. నగరంలోని చెరువుల సంరక్షణను హైడ్రా ప్రధానంగా తీసుకుంటోంది. చాలా చెరువులు 60 శాతం, కొన్ని 80 శాతం ఆక్రమణలకు గురయ్యాయి. జీహెచ్ఎంసీ, దాని చుట్టూ ఉన్న 27 మున్సిపాలిటీలు, కార్పొరేషన్లు, 33 గ్రామ పంచాయతీల వరకు హైడ్రా పవర్



ఫుల్‌గా ఉంటుంది. భారీ హోర్డింగులు, ఫ్లెక్సీల నియంత్రణ, తాగు నీటి పైపులైన్లు, విద్యుత్తు సరఫరా లైన్లు, డ్రైనేజీలు, వరద నిర్వహణ, ట్రాఫిక్ నియంత్రణలోనూ ఈ విభాగం సేవలందిస్తుంది. బఫర్ జోన్, ఎఫ్‌టీఎల్ పరిధిలో నిర్మాణాలు కట్టాలంటే భయపడే స్థితికి తీసుకొస్తామని హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఇప్పటికే హెచ్చరించారు.

### - ప్రజలు కూడా ఆక్రమణలపై ఫిర్యాదు చేసే అవకాశం

హైడ్రాకు ప్రభుత్వం పెద్దఎత్తున సిబ్బందిని సమకూర్చనుంది. ప్రత్యేక పోలీస్ స్టేషన్ కూడా ఉంటుంది. మొదటి దశలో ఆక్రమణలను అడ్డుకోవడం హైడ్రా చేసే అని వివరించారు. రెండో దశలో ఆక్రమించి నిర్మించిన భవనాలపై చర్యలు, అనుమతుల నిరాకరణ ఉంటుందని హైడ్రా కమిషనర్ ప్రకటించారు. ప్రభుత్వం స్థలాలు కబ్జాకు గురైనట్లు ఎవరి దృష్టికి వచ్చినా వెంటనే 18005990099, 040%-29560509, 040-29560596, 040-29565758, 040-%29560593నంబర్లకు కాల్ చేయవచ్చని హైడ్రా ప్రకటించింది. తనను వ్యక్తిగతంగా కూడా కలవవొచ్చని.. హైడ్రా కమిషనర్ రంగనాథ్ ప్రకటించారు.

## పాత్రికేయుడు కీర్తి సంతోష్ రాజ్‌కు శ్రీదేవి సినీ అవార్డ్ అందజేయనున్న ఇందిర ఆర్ట్స్ ఫౌండేషన్



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** వివిధ రంగాలలో అత్యుత్తమ ప్రతిభను కనపరచిన వారిని గుర్తించి ఇందిరా ఆర్ట్స్ ఫౌండేషన్ అధ్యక్షురాలు డా.ఎన్.ఇందిర,ప్రధాన కార్యదర్శి డా.అట్లూరి విల్సన్ ఆధ్వర్యంలో అందించే శ్రీదేవి సిని అవార్డును శ్రీదేవి జన్మదినము సందర్భంగా 2024వ సంవత్సరానికి గాను తెలంగాణ జర్నలిస్టు సంక్షేమ సంఘం గ్రేటర్ హైదరాబాద్ ప్రధాన కార్యదర్శి కీర్తి సంతోష్ రాజ్ కు పత్రికా రంగంలో,సామాజిక సేవా రంగంలో విశిష్ట సేవలకు గాను ఎంపిక చేయడం జరిగింది. హైదరాబాద్ నగరంలోని ఎలివేట్ కల్చరల్ ఎలైట్ హిమాయత్ నగర్ నందు నిర్వహించే శ్రీదేవి సినీ అవార్డును ఆగష్టు 13న సినీ హీరోయిన్ శ్రీదేవి జన్మదినం సందర్భంగా అందుకోనున్నారు.తెలంగాణ రాష్ట్రంలో కళాకారులను ప్రోత్సహిస్తూ వివిధ రంగాలలో పనిచేస్తున్న వారి యొక్క ప్రతిభను గుర్తించి వారికి ప్రోత్సాహకంగా ఈ అవార్డులను అందజేస్తారు. ఈ సందర్భంగా పాత్రికేయుడు కీర్తి రాజ్ మాట్లాడుతూ నా సామాజిక సేవలను ఇందిర ఆర్ట్స్ ఫౌండేషన్ అధ్యక్ష,కార్యదర్శులకు నాలాంటి ప్రతిభ ఉన్న వారి సేవలను గుర్తించి అర్హులైన వారందరికి ప్రతిభ ఆధారంగా వచ్చేలా చొరవ చూపిన ఇన్వెస్టిగేషన్ జర్నలిస్ట్ విజయసంకల్పం ప్రసాద్ కు ప్రత్యేక కృతజ్ఞతలతో పాటు..ఈ అవార్డుకు ఎంపిక చేసినందుకు గాను ఇందిరా ఆర్ట్ ఫౌండేషన్ అధ్యక్షులు డా.ఎన్. ఇందిర, ప్రధాన కార్యదర్శి డా.అట్లూరి విల్సన్, గౌరవ అధ్యక్షులు డా.పి.వి.పి.అంజనీ కుమారి ధన్యవాదాలు తెలిపారు.




# రంగంలోకి దిగేది ఎవరు.?

## ఏసిపి అవినీతి అక్రమాలు ఆపేదెవరు.?

- జిహెచ్ఎంసి కమిషనర్ ఆ.? జోనల్ కమిషనర్ ఆ .?
- మల్లాపూర్ డివిజన్ లో అక్రమ నిర్మాణాల జోరు
- జిహెచ్ఎంసి, ఏసిపి, చైన్ మెన్ లు పై దృష్టి సారించాలి
- అనుమతులు ఎంత.? నిర్మాణాలు ఎంత.?
- రెసిడెన్షియల్ అనుమతులు కమర్షియల్ నిర్మాణాలు
- జిహెచ్ఎంసి కే సవాల్ విసురుతున్న అక్రమ నిర్మాణదారులు
- ప్రజాప్రతినిధుల అండతో జిహెచ్ఎంసి నిబంధనను లెక్కచేయని అక్రమ నిర్మాణదారులు
- జిహెచ్ఎంసి ఆదాయానికి భారీగా గండి కొడుతున్న పట్టించుకోని ఉన్నత అధికారులు


ప్రజాప్రశ్న
ప్రజా ప్రతినిధుల కనుసైగల్లో
అక్రమ నిర్మాణాలు


ప్రజాప్రశ్న
మల్లాపూర్‌లో అక్రమ నిర్మాణాల జోరు
-అక్రమ నిర్మాణాలకు ఆ ప్రజా ప్రతినిధి అండదండలు పుష్కలం

**నాచారం (ప్రశ్న న్యూస్)** కాప్రా సర్కిల్ పరిధిలో అక్రమ నిర్మాణాలపై టౌన్ ప్లానింగ్ అధికారులు పూర్తి బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మల్లాపూర్ డివిజన్ లో ఎక్కడ చూసినా అక్రమ నిర్మాణాలు దర్శనమిస్తున్నాయి. అటు అధికారులకు, ఇటు ప్రజాప్రతినిధులకు కావాల్సింది ఇవ్వడంతో అక్రమ నిర్మాణాలపై కన్నెత్తి చూడకుండా అందిన కాడికి దోచుకుంటున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. మల్లపూర్ చౌరస్తా నుండి మణిక్చంద్ వెళ్లే రహదారిలో రెసిడెన్షియల్ రెండంతస్తుల అనుమతి తీసుకొని ఏకంగా 5 అంతస్తుల అక్రమ నిర్మాణం చేస్తుంటే టౌన్ ప్లానింగ్ అధికారులు మాత్రం నోటీసు జారీ చేసి కూల్చివేతలు చేయకుండా మామూళ్లు వసూలు చేసుకున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. స్టిల్ట్ లో హోటల్ నడిపిస్తూ అక్రమంగా 5 అంతస్తుల వరకు నిర్మించిన ఏసిపి గిరిరాజ్ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం వెనక లంచాలే కారణమన్న విమర్శలు ఉన్నాయి. ఇలాంటి అక్రమ నిర్మాణాలను ఎవరు ప్రోత్సహిస్తున్నారు అని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఏసీపీ గిరిరాజ్ ఎంత నిర్లక్ష్యం అంటే ఏప్రిల్ 1న ప్రజాప్రశ్న దినపత్రికలో కథనం వచ్చింది. అయినా ఏసీపీ లంచాలు తీసుకొని మనం వహించడంతో ఎలాంటి చర్యలు తీసుకోలేదు కేవలం నోటీసులు జారీ చేసి చేతులు దులుపుకోవడంతో జూన్ 29న మరో కథనం వచ్చిన ఏసిపి గిరిరాజు నుండి ఎలాంటి స్పందన లేదు అంటే లంచాలు తీసుకున్న దానికి ఏసీపీ గిరిరాజ్ న్యాయం చేస్తున్నారు కానీ ప్రభుత్వం ప్రతినెలా ఇచ్చి పెంచి పోషిస్తున్న జీతాలకు మాత్రం విలువ లేకుండా చేస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి అదే కాకుండా ఇప్పటివరకు అక్రమ నిర్మాణం కూల్చి వేయకపోవడం వెనక లక్షలలో లంచాలు తిన్నట్లు ఏసిపి పై అనేక



ఆరోపణలు ఉన్నాయి అందుకోసమే పత్రికలో కథనాలు వచ్చిన ఉన్నత అధికారులకు సైతం వాటాలు ఇస్తూ కూల్చివేతలు



చేయకుండా మౌనంగా ఉన్నారన్న విమర్శలు లేకపోలేదు ఏసీపీ గిరిరాజ్ తలుచుకున్నాడు అంటే ఎలాంటి అక్రమ నిర్మాణానికైనా ఆయన రక్షణగా నిలుస్తాడు ఏమైనా అంటే ప్రజాప్రతినిధుల పేరు చెబుతాడు ఉచితంగా వాడుకోవడానికి వాళ్ల పేర్లు ఎప్పుడు ఆయన మదిలో ఉంటాయన్న ఆరోపణలు ఉన్నాయి. ఇదే కాకుండా ఇతర పత్రికలలో పలు మార్లు కథనాలు వెలువడిన స్థానికులు ఫిర్యాదులు చేసిన నామమాత్రపుగా నోటీసులు జారీ చేస్తూ కాలం వెళ్లదీస్తున్నారు. ఉన్నతాధికారులు జిహెచ్ఎంసి పరిధిలో జరిగే అనేక అవినీతి అక్రమాలపై అక్రమ నిర్మాణాలపై అధికారులపై దృష్టి సాధించకపోవడంతో అక్రమ నిర్మాణాలు జోరుగా సాగుతున్నాయి జోనల్ కమిషనర్ ఉండి ఉపయోగం లేదని విమర్శలు ఉన్నాయి ఇప్పటికైనా జిహెచ్ఎంసి కమిషనర్ స్పందించి అక్రమ నిర్మాణాలను కూల్చివేయాలని ఆశిద్దాం.

# జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి: టీజేఎస్ఎస్

- అర్హులకే అక్రిడేషన్ కార్డు మంజూరు చేయండి
- వెల్నెస్ సెంటర్లో మెరుగైన వైద్య చికిత్సలు మందులు ఏర్పాటు చేయండి
- జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం

అందజేసిన నిజబా జిల్లా కమిటీ





**నిజామాబాద్ (ప్రశ్న న్యూస్)** జర్నలిస్ట్ ల సంక్షేమం తో పాటు రక్షణ కల్పించాలని,నిజామాబాద్ జిల్లా కలెక్టర్ ను తెలంగాణ జర్నలిస్టు సంక్షేమ సంఘం నిజామాబాదు జిల్లా కమిటీ సోమవారం కలిశారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలపై వినతి పత్రం అందజేశారు.తెలంగాణ జర్నలిస్ట్ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు డి. ఎల్. ఎన్. చారి మాట్లాడుతూ జర్నలిస్టుల హక్కుల సాధన కోసం నిరంతరం పోరాడుతూ జర్నలిస్టుల జీవితాల్లో కొత్త వెలుగులు నింపడానికి అహర్నిశలు కృషి చేస్తున్న ఏకైక జర్నలిస్ట్ సంఘం టీజేఎస్ఎస్ అని అన్నారు. అర్హులైన జర్నలిస్టులు అందరికీ అక్రిడిటేషన్ కార్డులు మంజూరు చేయాలని, జర్నలిస్టుల ఆత్మగౌరవమైన అక్రిడిటేషన్ జారీలో భారీగా అవకతవకలు జరిగాయని అన్నారు. వెల్ నెస్ సెంటర్లో మెరుగైన వైద్య సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రధాన కార్యదర్శి సితార్ల సురేష్ మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేస్తున్న జర్నలిస్టులను ప్రభుత్వం ఆదుకోవాలని అన్నారు. కోశాధికారి తుమ్మల పాండు మాట్లాడుతూ జర్నలిస్టుల హక్కుల కోసం పోరాడాల్సిన సమయం ఆసన్నమైందని, చిత్తశుద్ధితో విధి నిర్వహించే విలేకరులకు తెలంగాణ జర్నలిస్ట్ సంక్షేమ సంఘం వెన్నంటి ఉంటుందని ధీమా ఇచ్చారు. ఈ నేపథ్యంలో జర్నలిస్టు సోదరులకు జరుగుతున్న అన్యాయాన్ని వారి కష్టాలను దృష్టిలో పెట్టుకొని టీ జె ఎస్ ఎస్ వెన్నంటి ఉంటుందని తెలిపారు.




Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588